సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
సోమవారం 18 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 231
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## భారత్-అమెరికా మధ్య చర్చలు వాయిదా!

**అదనపు సుంకాలపై నెలకొన్న ఉత్కంఠ**

ఆగస్టు 25 నుంచి 29 తేదీ వరకు జరగనున్న భారత్%-%అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై తదుపరి రౌండ్ చర్చలు వాయిదా పడే అవకాశం ఉంది. ఈ విషయం ఓ అధికారి జాతీయ మీడియా సంస్థ పీటీఐకి వెల్లడించారు. అమెరికా ప్రతినిధి బృందం తన భారత పర్యటనను వాయిదా వేసినట్లు తెలిపారు. రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింతగా పెంచుకునే లక్ష్యంతో

మిగతా 2 లో..



## డ్రైవింగ్ పవర్ కార్ పరీక్షలు విజయవంతం

**త్వరలో పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు**

భారతదేశంలో మొదటి హైడ్రోజన్ రైలు త్వరలో ప్రయాణికుల కోసం పరుగులు పెట్టేందుకు రెడీ అయింది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ లో హైడ్రోజన్ శక్తితో నడిచే డ్రైవింగ్ పవర్ కార్ పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ రైలు రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రయాణికులకు అందుబాటులోకి

మిగతా 2 లో..

# భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు

- అసత్య ప్రచారం చేస్తున్న పలు పార్టీలు
- ఈసీకి అధికార, ప్రతిపక్ష పార్టీ అనే తేడా ఉండదు
- ఓట్ చోరీ తరహా దుష్ప్రచారానికి భయపడం
- ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పక్షపాతం ఉండదు
- ఓట్ చోరీ ఆరోపణలపై సరైన ఆధారాలు చూపండి
- వాటిని అఫిడవిట్ రూపంలో మాకు సమర్పించండి
- ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ గ్యానేష్ కుమార్




ప్రస్తుతం దేశంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న ఓట్ చోరీ వ్యవహారంపై కేంద్ర ఎన్నికల సంఘం సమగ్ర వివరణ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) గ్యానేష్ కుమార్, ఎన్నికల సంఘం కమిషనర్లతో కలిసి ఆదివారం ఢిల్లీలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఓటు చోరీ అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రదాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఓట్ చోరీ ఆరోపణలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. రాహుల్ పేరు గానీ, పార్టీల పేర్లను గానీ ప్రస్తావించకుండానే గ్యానేష్ కుమార్%ౌా% ఓట్ చోరీ తరహా దుష్ప్రచారానికి భయపడేది లేదని తేల్చి చెప్పారు. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఈసీకి అధికార పార్టీ అని, ప్రతిపక్ష పార్టీ అనే తేడా ఎంతమాత్రం ఉండదని గ్యానేష్ కుమార్ స్పష్టం చేశారు. అసలు ఆ తరహా ఆలోచనే రాని విధంగా ఎన్నికల సంఘం

మిగతా 2 లో..

## సీసీ ఫుటేజీలపై చట్టాన్ని మార్చింది

- ఈసీపై చర్యలు తీసుకోకుండా చట్టంలో మార్పు
- బాజాపాకు ఎన్నికల సంఘం సాయం చేస్తోంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణ



ఎన్నికల సంఘం (ఈసీ)పై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేకుండా మోదీ సర్కార్ 2023లో ఓ చట్టం తీసుకువచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఈసీ సాయం చేస్తున్నందు వల్లనే ఎన్‌డీఏ సర్కార్

మిగతా 2 లో..

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్

- ఎన్డీఏ సమావేశంలో కీలక నిర్ణయం, ప్రకటన
- రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం
- ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా రాధాకృష్ణన్
- గతంలో తెలంగాణ గవర్నర్‌గా సేవలు

త్వరలోనే పలు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో దక్షిణాదిలోని కీలక రాష్ట్రం తమిళనాడు కూడా ఉంది. తమిళనాడు ఇప్పటిదాకా అడుగు కూడా పెట్టలేకపోతున్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ..ఈ దఫా ఓ అదిరేటి వ్యూహంతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా ఇటీవలే ఖాళీ అయిన భారత ఉపరాష్ట్రపతి ఎన్నికలో తమ అభ్యర్థిగా తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్ ను ఎంపిక చేసింది. ఈ మేరకు ఆదివారం రాత్రి జరిగిన ఎన్డీఏ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి

మిగతా 2 లో..



## మరో కుట్రకు తెరలేపుతున్న ప్రభుత్వం

- కాళేశ్వరం మోటార్లను ఉద్దేశపూర్వకంగా పాడుచేస్తున్నారు
- పలుమార్లు ఆన్, ఆఫ్ చేయడంతో బేరింగ్‌లకు ప్రమాదం
- రేవంత్‌రెడ్డికి ప్రభుత్వాన్ని నడపడం చేతకాదు
- రిజర్వాయర్లను, చెరువులను ఎందుకు నిపట్లేదు
- రైతులను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు
- ప్రభుత్వాన్ని బీహెచ్ఈఎల్ కూడా హెచ్చరించిందని వెల్లడి



కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాజెక్టులోని మోటార్లను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసి, ఆ నెపాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మోపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కాళేశ్వరం పంపుహౌస్‌లలోని మోటార్లను రోజుకు రెండు నుంచి మూడుసార్లు అనవసరంగా ఆన్, ఆఫ్ చేస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇలా తరచూ విద్యుత్ సరఫరాను నిలిపివేసి, తిరిగి ప్రారంభించడం వల్ల మోటార్లలోని కీలకమైన బేరింగ్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోటార్లు పాడైపోయిన తర్వాత, దానిని సాకుగా చూపి తమను బద్నామ్ చేయాలన్నదే ప్రభుత్వ అసలు ఉద్దేశమని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) అధికారులు కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించారని హరీశ్ రావు గుర్తుచేశారు. మోటార్లను ఈ విధంగా ఆపరేట్ చేయడం సురక్షితం కాదని వారు స్పష్టం చేసినప్పటికీ, ప్రభుత్వం వారి సూచనలను పెడచెవిన పెడుతోందని ఆయన మండిపడ్డారు. కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తన రాజకీయాల కోసం రైతులపై పగ తీర్చుకుంటున్నదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కట్టిన ఇల్లు.. పెట్టిన పొయ్యిలాగా కాళేశ్వరం ప్రాజెక్టు ఉంటే, ఈ ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి వదులుతూ ప్రాజెక్టును పడావు పెట్టిందని మండిపడ్డారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో 62 వేల క్యూసెక్కుల

మిగతా3 2 లో..




## తెలంగాణ ఆర్టీసీలో కొలువుల జాతర

- పలు పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్!
- ఖాళీగా ఉన్న 3,000 వరకు కండక్టర్ పోస్టులు
- మొదటి విడతగా 1,500పోస్టుల భర్తీకి కసరత్తు
- 12 ఏళ్ల తర్వాత భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్!

రాష్ట్రంలోని నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే శుభవార్త చెప్పనుంది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ %ు+ూ=ుజ% లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించుకుంది. దాదాపు 12 ఏళ్ల తర్వాత కండక్టర్ పోస్టుల నియామకానికి అధికారులు చర్యలు చేపట్టినట్టు తెలుస్తోంది. ఈ మేరకు నియామకాల భర్తీకి అనుమతి కోరుతూ ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వానికి తాజాగా కొన్ని ప్రతిపాదనలు పంపింది. ఇందులో ఆర్టీసీ కీలక అంశాలను ప్రస్థావించింది. 2013 నుంచి ఆర్టీసీలో కండక్టర్ల నియామకాలు లేకపోవడంతో ఉన్న సిబ్బందితోనే ప్రస్తుతం సేవలు కొనసాగిస్తున్నట్టు తెలిపింది. అంతేకాకుండా ప్రతి ఏడాది ఉద్యోగుల పదవీ విరమణ కారణంగా ఆర్టీసీ ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయిందని.. దీంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం విపరీతంగా పెరిగినట్టు ఆర్టీసీ పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లోనూ సంస్థను సజావుగా నడుపడం

మిగతా 2 లో..

## 21న ఉస్మానియా యూనివర్సిటీకి రేవంత్ రెడ్డి

### ఆహ్వానించిన ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీంలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆగస్ట్ 21న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవాలని ఈ సందర్భంగా ఆయనను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండు కొత్త హాస్టళ్లను ప్రారంభించనున్నారు. రూ.80 కోట్ల వ్యయంతో నిర్మితమైన ఈ హాస్టళ్లు 1200 మంది విద్యార్థులకు వసతి కల్పించగలవు. అలాగే, గిరిజన సంక్షేమ

మిగతా 2 లో..




## అంబేద్కర్ భావాలకు ద్రోహం చేశారు

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- తీరనున్న ఢిల్లీ ట్రాఫిక్ కష్టాలు
- ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే జాతికి అంకితం
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

ఇకపై 20 నిమిషాల్లోనే నోయిడా నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు వెళ్లొచ్చు. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. 11 వేల కోట్ల హైవే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు ప్రధాని. అంతేకాకుండా %ీజ=%లో అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశారు. ఢిల్లీ శివారు ప్రాంతాలను కలుపుతూ 76 కిలోమీటర్ల అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ ప్రాజెక్ట్‌తో అనుసంధానం చేశారు. ఎయిర్‌పోర్టు సమీపంలోని అలీపూర్ నుంచి మహిపాల్‌పూర్ వరకు రోడ్ కారిడార్ నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ, పలువురు సీనియర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఈ రోడ్లు ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా, ఢిల్లీ-ఎన్‌సిఆర్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని అన్నారు. రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని

మిగతా 2 లో..



# సంపాదకీయం

## ఈసీ జవాబుదారీగా ఉండాలి

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షి కమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది. శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది. అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.

# భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

పనిచేసుకుంటూ వెళుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పక్షపాతం ఉండదని చెప్పారు. ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పాటుగా బూత్ లెవెల్ దాకా ఓటరు జాబితాలను అందజేసి%ొ% ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చేస్తామన్నారు. ఎప్పుడుబీ ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇదే జరుగుతుందని కూడా ఆయన వివరించారు. ఇక ఓట్ చోరీ గురించి ప్రధానంగా ప్రస్తావించిన గ్యానేష్ కుమార్%ొ% ఓట్ చోరీ అంటూ కొందరు ఓటర్ల పేర్లను, వారి ఫొటోలతో సహా బయటపెట్టారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతరుల ఓట్లను బహిరంగ పరచినట్లుగా మీ ఇంటి సభ్యుల ఓట్లను బహిర్గతం చేయగలరా? అని కూడా ఆయన ప్రశ్నించారు. పౌరులకు ఓటు హక్కు కల్పించడంతో పాటుగా వారి గోప్యతను కాపాడే బాధ్యత కూడా తమదేనన్నారు.

ఈ లెక్కన ఓటర్ల అనుమతి లేకుండా వారి వివరాలను బహిర్గతం చేసినవారిపై తాము చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని కూడా ఆయన హెచ్చరించారు. ఓట్ చోరీ అంటూ ఆరోపణలు గుప్పించిన వారి వద్ద అందుకు సంబంధించిన ఆధారాలే లేవని కూడా గ్యానేష్ కుమార్ సంచలన వ్యాఖ్య చేశారు. అలాంటి ఆధారాలు ఏమైనా ఉంటే%ొ%వాటిని అఫిడవిట్ రూపంలో తమకు సమర్పించాలని, వాటిని తాము పరిశీలించి అసలు వాస్తవమేమిటో చెబుతామన్నారు. ఓట్ చోరీ తరహా దుష్ప్రచారాలకు భయపడేది లేదని ఆయన కీలక వ్యాఖ్య చేశారు. ఇక బీహార్ ఓట్ల సవరణ జాబితా గురించి ప్రస్తావించిన సీఈసీ%ొ% దేశంలో ఎన్నికల సంస్కరణలు జరుగుతున్నాయని, అందులో బాగంగానే బీహార్ ఓటరు జాబితాను సవరిస్తున్నామన్నారు. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్న కుమార్%ొ% ఓటు కోసం దరఖాస్తు చేసుకోని వారికి ఎలా ఓటు హక్కు కల్పిస్తామని ప్రశ్నించారు.

## సీసీ ఫుటేజీలపై చట్టాన్ని మార్చింది

మొదటిపేజీ తరువాయి..

ఇలా చేసిందని పేర్కొన్నారు. బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఓ మార్గమని ఆయన అన్నారు. ఓటు చోరీ ఆరోపణలు చేస్తున్న విపక్షాలపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. కొన్ని పార్టీలు, నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలకు ఈసీ భయపడేది లేదని అన్నారు. దీనికి కౌంటర్‌గా రాహుల్ గాంధీ మరోసారి ఈసీ, బీజేపీలపై తీవ్ర ఆరోపణలు చేశారు."ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీ ఫుటేజీల విషయంలో కేంద్రం ప్రభుత్వం చట్టాన్ని మార్చింది. ఎలక్షన్ కమిషనర్లపై ఎటువంటి కేసులు నమోదు చేసేందుకు వీల్లేకుండా 2023లోనే చట్టం చేసింది. ఎందుకంటే, ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఎన్నికల సంఘం సాయం చేస్తోంది. ఓట్ల చోరీలో పాలుపంచుకుంటోంది. అందుకే ఈసీపై ఎవరూ చర్యలు తీసుకోకూడదనే ఉద్దేశంతో ఆ చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. బిహార్‌లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టింది. అందులో భాగంగా తొలిరోజు ముగింపు సభలో రాహుల్ ప్రసంగిస్తూ, రాజ్యాంగాన్ని, 'ఒక వ్యక్తి- ఒక ఓటు' సూత్రాన్ని కాపాడుకునేందుకు తాము పోరాటం చేస్తున్నామని తెలిపారు.ఆగస్టు 17న ససారంలో ప్రారంభమైన 'ఓట్ అధికార్ యాత్ర' సెప్టెంబరు 1న పట్నాలో ముగుస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బిహార్‌లో ఇదే అతి పెద్ద యాత్ర. ఈ 'ఓట్ అధికార్ యాత్ర' 24 జిల్లాలు, 60 అసెంబ్లీ స్థానాలను కవర్ చేస్తుంది. ఓటర్ల హక్కులను పరిరక్షించడం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి అవగాహన కల్పించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా ఉంది. అందుకే ఈ యాత్రలో రాహుల్‌తో పాటు ఇండియా కూటమిలో భాగస్వాములైన ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్, ఇతర పార్టీల నాయకులు పాల్గొంటారు. మరోవైపు బీహార్ ఓటర్ల జాబితా సవరణలో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇచ్చిన వివరణను ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈసీఐ వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, వారి వ్యాఖ్యలు నవ్వు తెప్పించేలా ఉన్నాయని ఎద్దేవా చేసింది. ఎన్నికల సంఘం అసమర్థత, పక్షపాత వైఖరితో పూర్తిగా బట్టబయలైందని ఆరోపిస్తూ దాడిని మరింత ఉధృతం చేసింది. నేడు ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగిందని, తాము రాజ్యాంగబద్ధంగా పనిచేసే స్వతంత్ర సంస్థ అని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలు తెలిపేందుకు ఇంకా 15 రోజుల సమయం ఉందని, రాజకీయ పార్టీలు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు. తమను ఎవరూ భయపెట్టలేరని ఆయన వ్యాఖ్యానించారు. సీఈసీ ప్రెస్ మీట్ ముగిసిన కొద్ది నిమిషాల్లోనే కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా ఎదురుదాడికి దిగారు. "లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సూటి ప్రశ్నలకు సీఈసీ అర్థవంతంగా సమాధానం ఇవ్వలేదు. ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి" అని విమర్శించారు. అధికారికంగా కాకుండా వర్గాల ద్వారా సమాచారం లీక్ చేసే ఈసీ, ఇప్పుడు నేరుగా మాట్లాడటం ఇదే మొదటిసారని ఆయన చురక అంటించారు. "రాహుల్ గాంధీకి సీఈసీ బెదిరింపుల విషయానికొస్తే, ఈసీ డేటాలోని వాస్తవాలనే రాహుల్ ప్రస్తావించారు. ఎన్నికల సంఘం తన అసమర్థతతోనే కాకుండా, పచ్చి పక్షపాతంతో కూడా పూర్తిగా బట్టబయలైంది" అని జైరాం రమేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ ఆర్టీసీలో కొలువుల జాతర

మొదటిపేజీ తరువాయి..

ఇబ్బందిగా మారిందని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని కొత్త నియామకాలకు అనుమతి ఇవ్వాలని ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వాన్ని కోరినట్టు తెలుస్తోంది. అయితే నిజానికి సంస్థలో డ్రైవర్లు, కండక్టర్లతో పాటు ఇతర విభాగాల్లో కూడా కలిపి మొత్తం 3,035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అధికారులు ముందుగా కండక్టర్ అనుమతులు వచ్చిన వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్



మొదటిపేజీ తరువాయి..

ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన రాధాకృష్ణన్%ొ% ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్ గా కొనసాగుతున్నారు. గతంలో మన తెలుగు రాష్ట్రం తెలంగాణకు కూడా ఆయన కొంతకాలం పాటు గవర్నర్ గా వ్యవహరించారు. జార్ండ్ గవర్నర్ గానూ ఆయన పనిచేశారు. వెరసి రాజ్యాంగబద్ధ విషయాలపై మంచి పట్టున్న నేతగా సీపీ రాధాకృష్ణన్ కు మంచి పేరుంది. అధికార పక్షం అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రాధాకృష్ణన్.. ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడం ఖాయమేనని చెప్పక తప్పదు. విపక్షం ఇండియా కూటమి ఎన్ని ఎత్తులు వేసినా%ొ% ఆ కూటమి విజయం సాధించే ఛాన్సే లేదన్న విశ్లేషణలు సాగుతున్నాయి. తమిళనాడు రాజకీయాలపై ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలు చాలాకాలంగా ప్రత్యేక దృష్టి సారించారు. ఎలాగైనా తమిళనాడు రాజకీయాలపై పట్టు సాధించే దిశగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో కొంతమేర ఫలితాలు వస్తున్నా%ొ% ఎదురు దెబ్బలే అదికంగా తగులుతున్నాయి. అయినా కూడా మోదీ, షాలు తమిళనాడు పాలిటిక్స్ పై ఎంతమాత్రం దృష్టి మరల్చడం లేదు. వచ్చే ఏడాది ఆరంభంలో తమిళనాడుకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన రాధాకృష్ణన్ ను ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేయడం ద్వారా ఓ మోస్తరు ప్రయోజనం పొందవచ్చన్నది మోదీ, షాల భావనగా తెలుస్తోంది.

## అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారు



మొదటిపేజీ తరువాయి..

నృత్యం చేసేవారు దానిని తుంగలో తొక్కారని, బీఆర్ అంబేడ్కర్ భావాలకు ద్రోహం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. గత ప్రభుత్వాలు సఫాయి చట్టం తీసుకొచ్చి వారిని బానిసలుగా చూశాయని అన్నారు. ముందస్తు సమాచారం లేకుండా పనికి హాజరు కాకపోతే పారిశుధ్య కార్మికులను ఒక నెల పాటు జైలుకు పంపే నిబంధన దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1957లో ఉందని ఆరోపించారు. అటువంటి అన్యాయపరమైన చట్టాలను తమ ప్రభుత్వమే రద్దు చేసిందని అని పేర్కొన్నారు. హరియాణాలో ప్రతి ఉద్యోగ నియామకం అవినీతి ప్రభావానికి లోనైందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో హరియాణాలో డబ్బు ఖర్చు చేయకుండా నియామకం పొందడం కష్టంగా ఉండేది. కానీ హరియాణాలో నయాబ్ సింగ్ సైనీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో లక్షలాది మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని పేర్కొన్నారు. "స్వాతంత్ర్య మహోత్సవాల మధ్య దేశ రాజధాని దిల్లీ, దేశంలో జరుగుతున్న అభివృద్ధికి సాక్ష్యంగా నిలుస్తోంది. దిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే-అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌తో కనెక్టివిటీ లభించింది. దీనివల్ల దిల్లీ, గురుగ్రామ్ మొత్తం ఎన్‌సీఆర్ ప్రజలకు ప్రయోజనం కలుగనుంది. దీంతో సమయం ఆదా అవుతుంది. పంద్రాగస్టున ఎర్రకోట నుంచి నేను దేశ ఆర్థిక వ్యవస్థ, ఆత్మనిర్భరత, దేశం ఆత్మవిశ్వాసంపై నమ్మకంతో మాట్లాడాను. నేటి భారత్ ఏం ఆలోచిస్తుంది, దాని కలలు ఏమిటి, సంకల్పం ఏమిటి అనే విషయాలను నేడు ప్రపంచమంతా చూస్తోంది. ప్రపంచం భారత్‌ను చూసినప్పుడు మొదటి దృష్టి దేశ రాజధానిపై పడుతుంది. అందుకే దిల్లీని అభివృద్ధికి మోడల్‌గా చేయాలి. అభివృద్ధి చెందుతున్న భారత రాజధాని అని అనిపించాలని అన్నారు. రేఖా గుప్తా నాయకత్వంలో దిల్లీలో జరుగుతున్న అభివృద్ధి గురించి మోదీ హర్ష వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం యమునా నది శుభ్రపరిచే పనిలో నిరంతరం నిమగ్నమై ఉండటం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ కాలంలో యమునా నది నుంచి 16 లక్షల మెట్రిక్ టన్నుల బురదను తొలగించినట్లు తనకకు సమాచారం అందిందని తెలిపారు. అంతేకాకుండా, దిల్లీలో చాలా తక్కువ సమయంలోనే 650 దేవి ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో, ఈ ఎలక్ట్రిక్ బస్సులు దాదాపు 2,000 సంఖ్యను అధిగమిస్తాయని వివరించారు. ఇది గ్రీన్ దిల్లీ - క్లీన్ దిల్లీ మంత్రాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.'చాలా సంవత్సరాల తర్వాత, దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. గత ప్రభుత్వాలు దిల్లీని ఎలా నాశనం చేసి, ఇంత లోతైన గొయ్యిలోకి నెట్టాయో మనం చూడవచ్చు. మొదట ఆ గొయ్యిని నింపడానికి చాలా కృషి చేస్తాం. ఆ తర్వాతే పురోగతి కనిపిస్తుంది. దిల్లీలో మీరు ఎంచుకున్న ప్రభుత్వం కష్టపడి పనిచేస్తుందని, నగరం సమస్యల నుంచి త్వరలో బయటపడుతుందని నాకు నమ్మకం ఉంది' అని మోదీ అన్నారు.

కాగా మల్టీ-మోడల్ కనెక్టివిటీతో ఢిల్లీలో రద్దీని తగ్గించడంలో కీలకంగా ఈ రోడ్డు ప్రాజెక్టులు నిలవనున్నాయి. ఢిల్లీ శివారు ప్రాంతాలను అనుసంధానించేలా 76 కిలో మీటర్ల అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ నిర్మితం అవుతుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ద్వారా ఇకపై 20 నిమిషాల్లోనే నోయిడా నుండి ఢిల్లీ విమానాశ్రయానికి ప్రయాణికులు చేరుకోవచ్చు. ఢిల్లీ రింగ్ రోడ్‌లో రద్దీని ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే తగ్గిస్తుంది. విమానాశ్రయానికి సమీపంలోని అలీపూర్ నుండి మహిపాల్‌పూర్ వరకు అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ ఏర్పాటయ్యింది. దాదాపు రూ. 7,716 కోట్ల వ్యయంతో నిర్మాణం జరిగింది. ముండ్కా, బక్కర్‌వాలా, నజాఫ్‌గఢ్ ద్వారకలను 4- 6 లేన్ల హైవే కలపనుంది. ఢిల్లీ-చండీగఢ్, ఢిల్లీ-రోహతక్ సోనిపట్ వంటి ప్రధాన మార్గాలను అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కారిడార్ కలపనుంది. 10.1 కిలో మీటర్ల పొడవైన ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే ఢిల్లీ విభాగాన్ని దాదాపు రూ.5,360 కోట్లతో అభివృద్ధి చేశారు. ఈ విభాగం యశోభూమి, %ఐవీ=జ% బ్లూ లైన్, ఆరెంజ్ లైన్, రాబోయే బిజ్వాసన్ రైల్వే స్టేషన్ ద్వారకా క్లస్టర్ బస్ డిపోకు మల్టీ-మోడల్ కనెక్టివిటీని కూడా అందిస్తుంది. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-%××% అలీపూర్ నుండి డిచాన్ కలాన్ స్ట్రెచ్‌తో పాటు బహదూర్‌గఢ్, సోనిపట్‌లకు కొత్త లింక్‌లు దాదాపు రూ.5,580 కోట్లతో నిర్మితం అయ్యింది.

## 21న ఉస్మానియా యూనివర్సిటీకి రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

శాఖ సహకారంతో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే మరో రెండు హాస్టళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరుగనుంది. ప్రస్తుతం ఓయూలో 25 హాస్టళ్లలో సుమారు 7,223 మంది విద్యార్థులు నివసిస్తున్నారు. కొత్తగా ప్రారంభించనున్న హాస్టళ్లు అదనపు వసతిని అందించనున్నాయి. అదనంగా, దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్ నిర్మాణానికి కూడా సీఎం భూమిపూజ చేయనున్నారు. అదే రోజు ఓయూలోని టాగూర్ ఆడిటోరియంలో 1000 మందికి పైగా ప్రొఫెసర్లు, విద్యార్థుల సమక్షంలో "తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు – ప్రభుత్వ ప్రణాళిక" అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొననున్నారు. 20 ఏళ్ల తర్వాత ఓయూలో ముఖ్యమంత్రి హోదాలో ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డి కావడం విశేషం. ఈ సందర్భంగా "సీఎం రీసెర్చ్ ఫెలోషిప్" మరియు విదేశీ విద్యార్థి పర్యటనలకు ఆర్థిక సహాయ పథకాలను కూడా ప్రారంభించనున్నారని వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తెలిపారు.



## భారత్-అమెరికా మధ్య చర్చలు వాయిదా!

మొదటిపేజీ తరువాయి..

ఐదు ముందస్తు రౌండ్ల తర్వాత ఈ ఆరో రౌండ్ చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల భారతీయ వస్తువులపై అమెరికా అధిక సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.అమెరికా పెంచిన సుంకాలు ఆగస్టు 7 నుండి అమల్లోకి వచ్చాయి. దీనికితోడు రష్యా నుంచి ముడిచమురు, సైనిక పరికరాలు కొనుగోలు చేసినందుకు భారత్‌పై గుర్రుమన్న అగ్రదేశం అదనంగా మరో 25 శాతం లెవీ విధించింది. ఈ సుంకం ఆగస్టు 27 నుంచి ప్రారంభం కానుంది. ఈ రెండు సుంకాలతో భారత ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాలు 50 శాతానికి పెరిగాయి.ఇదిలా ఉంటే.. వ్యవసాయం మరియు పాడి పరిశ్రమ వంటి రాజకీయంగా సున్నితమైన రంగాల్లో తమకు సానుకూలంగా వ్యవహరించాలని భారత్‌పై అమెరికా ఒత్తిడి చేసింది. కానీ భారత ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. లెవీలు తగ్గిస్తే సన్నకారు రైతులు, పశువుల పెంపకందారుల జీవనోపాధికి ముప్పు ఏర్పడుతుందని అగ్రరాజ్యానికి స్పష్టం చేసింది. దీంతో ఆగ్రహానికి లోనైన అమెరికా భారత్‌పై సుంకాల భారం మోపుతోంది. అమెరికా కొత్త సుంకాలను ప్రకటించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ దేశీయ పరిశ్రమలు మరియు రైతులకు మద్దతిస్తామని నొక్కి చెప్పారు. తాజాగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ ఈ అంశంపై స్పందించారు. 'స్వదేశీ' ఉత్పత్తులపై తిరిగి దృష్టి పెట్టాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులు, మత్స్యకారులు, పశువుల పెంపకందారుల సంక్షేమంపై భారత్ రాజీపడదని పునరుద్ఘాటించారు.'భారత్‌లోని రైతులు, మత్స్యకారులు, పశువుల పెంపకందారులకు సంబంధించి వారి ఉపాధికి గండికొట్టే హానికరమైన విధానానికి వ్యతిరేకంగా మోదీ గోడలా నిలబడుతున్నారు. మా రైతుల విషయంలో ఎలాంటి రాజీని అంగీకరించబోం' అని వెల్లడించారు. అయితే భారత్%-%అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ.. ఇప్పుడు జరిగే ద్వైపాక్షిక చర్చలు సానుకూలంగా కనిపిస్తున్నాయి. రష్యా%-%ఉక్రెయిన్ యుద్ధంపై కొద్ది రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో భేటీ అయిన విషయం తెలిసిందే. పలు అంశాలపై ఇరు దేశాల నేతలు చర్చించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగైతే అవి భారత్‌పై అమెరికా వాణిజ్య ఆంక్షలను ప్రభావితం చేయవచ్చని ట్రంప్ పేర్కొన్నారు.

## డ్రైవింగ్ పవర్ కార్ పరీక్షలు విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

రానుంది.కేంద్ర ప్రభుత్వం గత ఏడాది హైడ్రోజన్ రైలు ప్రాజెక్టును ప్రకటించింది. 35 హైడ్రోజన్ రైళ్లను తయారు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాజెక్ట్ పర్యావరణ పరిరక్షణ కృషిలో చాలా కీలకం. ఇది డీజిల్ పై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. హైడ్రోజన్ వంటి శుభ్రమైన ఇంధనంతో డీజిల్ ను రీప్లేస్ చేయొచ్చు. దీని వలన కార్బన్ ఉద్గారాలు తగ్గి దేశానికి అవసరమైన ఇంధనాన్ని దిగుమతి చేసుకోవాల్సిన అవసరం తగ్గుతుంది. ఈ ప్రయత్నం భవిష్యత్ భారతాన్ని నిర్మించే ముఖ్యమైన అడుగు అని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. భారతదేశంలో మొదటి హైడ్రోజన్ రైలు హర్యానాలోని జింద్ నుంచి సోనిపట్ వరకు ప్రయాణిస్తుంది. ఈ రైలు రోజుకు రెండు సార్లు 356 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. 10 బోగీలతో ఉన్న ఈ రైలు



రోజుకు 2600 మంది ప్రయాణికులను తీసుకెళ్లగలదు. జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్, చైనా తర్వాత హైడ్రోజన్ రైళ్లను నడిపే ఐదో దేశంగా భారత్ నిలుస్తుంది. ఈ రైలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మరియు పొడవైన హైడ్రోజన్ రైలుగా ఉంటుంది. ఇది పూర్తిగా కాలుష్య రహితమైన రైలు. గంటకు 110 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ రైలు బోగీల తయారీ పూర్తయింది. ఈ ప్రాజెక్టును ఇండియన్ రైల్వే హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ ఇన్నోవేషన్ పేరుతో అభివృద్ధి చేస్తోంది. రెండు డీజిల్ పవర్ కార్లను హైడ్రోజన్ ఇంధన కణాలతో మార్చారు. ప్రతి పవర్ కారు 220 కిలోల హైడ్రోజన్‌ను నిల్వ చేస్తుంది. భద్రత కోసం అనేక చర్యలు తీసుకున్నారు. హైడ్రోజన్ మరియు ఆక్సిజన్ కలిసి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రక్రియలో నీటి ఆవిరి మాత్రమే విడుదలవుతుంది.

# రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధింపు సరికాదు..

## రాజ్యాంగపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం సుప్రీంకోర్టుకు కేంద్రం కీలక నివేదిక

రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధిస్తే రాజ్యాంగపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. అలా చేయడం ద్వారా ప్రభుత్వ అంగాలకు తనకు రాజ్యాంగం ఇవ్వని అధికారాన్ని అందిపుచ్చుకొని పెత్తనం కబళిస్తే అది రాజ్యాంగ పరమైన గందరగోళానికి దారితీస్తుంది. మన రాజ్యాంగ నిర్మాతలు అలాంటి పరిస్థితిని ఊహించలేదు' అని అత్యున్నత న్యాయస్థానానికి నివేదించింది. శాసనసభ నివేదించిన బిల్లుల్ని గవర్నర్ పాస్ చేయడం లేదని, తొక్కి పెడుతున్నారంటూ తమిళనాడు గవర్నమెంట్ దాఖలు



చేసిన వ్యాజ్యానికి స్పందించిన సుప్రీంకోర్టు.. గవర్నర్లకు, రాష్ట్రపతికి గడువు విధించింది. సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర ప్రభుత్వం తరపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలోనే కోర్టుకు విన్నవించారు. రాజ్యాంగం ఏర్పాటుచేసిన సమతుల్యతకు, చట్టపాలనకు విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. 'ఒక వ్యవస్థలో లోపాలేవైనా ఉన్నట్టు భావిస్తే రాజ్యాంగం అనుమతించిన యంత్రాంగం సాయంతో వాటిని పరిష్కరించాలి. ఎన్నికైన ప్రజా ప్రతినిధుల జవాబుదారీతనం, కార్యనిర్వాహక వర్గ బాధ్యతల నిర్వహణ, పై స్థాయి వ్యవస్థకు సమస్యల నివేదన, ప్రజాస్వామ్య విభాగాల మధ్య సంప్రదింపులు వంటివి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే యంత్రాంగాలు. రాజ్యాంగంలోని 142వ అధికరణం తన ముందున్న అంశానికి సంబంధించి పరిపూర్ణ న్యాయం అందించేందుకు కోర్టుకు అధికారం ఇస్తోంది. అయితే ఆ అధికరణం(గవర్నర్) సమ్మతిని సృష్టించే అధికారాన్ని కోర్టుకు ఇవ్వడం లేదు. కోర్టులు సమ్మతిని సృష్టిస్తే అది రాజ్యాంగ, శాసన వ్యవస్థలను రివర్స్ చేసినట్టు అవుతుంది' అని నివేదనలో సొలిసిటర్ జనరల్ పేర్కొన్నారు. 'రాష్ట్రపతి, గవర్నర్లు రాజకీయంగా అత్యున్నత స్థాయిని కలిగి ఉన్నారు. ప్రజాస్వామ్య పరిపాలనలో అత్యున్నత విలువలకు వారు ప్రతినిధులు. వారికి సంబంధించినంతవరకూ ఏమైనా లోపాలుంటే వాటిని రాజకీయ, రాజ్యాంగ పరమైన యంత్రాంగాల సాయంతో పరిష్కరించుకోవాలి. ప్రతి విషయంలోనూ న్యాయస్థానాల జోక్యం తప్పనిసరి కాదు. సమస్యలేవైనా ఉన్నాయని భావిస్తే వాటిని రాజకీయంగా పరిష్కరించాలే తప్ప, తప్పనిసరిగా న్యాయస్థానం సాయంతో మాత్రమే పరిష్కరించాల్సిన పనిలేదు' అని పేర్కొన్నారు. శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్‌కు నివేదించే 200వ రాజ్యాంగ అధికరణం, బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వు చేయడాన్ని నిర్దేశించే 201 రాజ్యాంగ అధికరణం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేదని గుర్తుచేశారు. ఏదైనా నిర్ణయం తీసుకోడానికి నిర్దిష్ట గడువు ఉండాలని రాజ్యాంగం భావించినప్పుడు రాజ్యాంగం స్పష్టంగా ఆ గడువు ఎంత అన్నది పేర్కొంటుందని అన్నారు. లేని గడువును విధించడం రాజ్యాంగాన్ని సవరించడమే అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రపతి, గవర్నర్లకు ఉన్న అధికారాలు చొరబాటుకు వీల్లేనివని ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తెలిపారు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన 10 బిల్లుల్ని తొక్కి పెట్టిన ఉదంతంపై దాఖలైన వ్యాజ్యానికి సుప్రీంకోర్టు స్పందించింది. ఆ బిల్లులపై నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని తీర్పు వెలువరించింది. దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలోని 200వ, 201వ అధికరణాల కింద రాష్ట్రపతి, గవర్నర్లకు ఉన్న అధికారాలకు సంబంధించిన 14 ప్రశ్నల్ని సంధించారు. గవర్నర్లకు, రాష్ట్రపతికి కోర్టు గడువు విధించవచ్చా అని న్యాయస్థానం అభిప్రాయాన్ని కోరారు.

చెలాయించే అవకాశం ఉందని హెచ్చరించింది. రాజ్యాంగపరమైన సమస్యలు వస్తాయని, సున్నితమైన అధికార విభజనలో అసమతుల్యతకు దారితీస్తుందని పేర్కొంటూ సుప్రీంకోర్టుకు లిఖితపూర్వకంగా సమర్పించింది. 'రాజ్యవ్యవస్థలోని ఒక అంగం వైఫల్యం, లేదా తప్పిదాన్ని సాకుగా చూపి మరో అంగం రాజ్యాంగం తనకు ఇవ్వని అధికారాన్ని చెలాయించడం సాధ్యం కాదు. ప్రజా ప్రయోజనం పేరుతోనో, రాజ్యాంగ విలువల పేరుతోనో మన రాజ్య వ్యవస్థలోని ఒక అంగం మరో అంగానికి సంబంధించిన అధికారాలను

### వచ్చే 3 రోజులు అతిభారీ వర్షాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే 3 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవనున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలకు వరదలు పోటెత్తాయి. మరోవైపు రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు తెలంగాణ సెంట్రల్, ఈస్ట్ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. భద్రాద్రి, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, హన్మకొండ, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్ధిపేట, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, సంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇక హైదరాబాద్‌లో తెలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురువనున్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. జంట నగరాల్లో వచ్చే 24 గంటల్లో 30 నుంచి 60 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది.
ఇప్పటికే వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం చేశాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల మూడురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది.

## ఘనంగా చౌటుప్పల్ లో బోనాల పండుగ

### అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు

చౌటుప్పల్ ఆగస్టు 17 (సాక్ష్యం )చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మార్కండేయ నగర్ లోని ఈశాన్య ముత్యాలమ్మ అమ్మవారికి, తంగడపల్లి రోడ్డులో గల ఊర ముత్యాలమ్మ అమ్మవారికి ఆదివారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు మహిళలు పెద్ద సంఖ్యలో బోనాల ను తలపై పెట్టుకుని ఊరేగింపుగా ముత్యాలమ్మ తల్లి ఆలయాలకు బారులు తీరడంతో, ఆయా దేవస్థానాల కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ బోనాల మహోత్సవంలో పట్టణ పెద్దలతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## శ్రీశ్రీశ్రీ ఈశాన్య ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించిన మాజీ కౌన్సిలర్

చౌటుప్పల్ ఆగస్టు 17 (సాక్ష్యం )
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆదివారం బోనాల మహోత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ ఈశాన్య ముత్యాలమ్మ తల్లికి మాజీ కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్ పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతకు నైవేద్యాన్ని సమర్పించి ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముత్యాలమ్మ





తల్లి ఆశీస్సులతో మున్సిపాలిటీ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆమె కోరారు. గ్రామాల్లో ప్రజలు నిత్యం కొలుచుకునే గ్రామదేవతల దీవెనలతోనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈశాన్య ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేసిన దేవస్థాన ఉత్సాహ కమిటీని ఈ సందర్భంగా అభినందించారు.

## వ్యాక్సిన్ రాజధానిగా హైదరాబాద్

- ఫార్మా ఎగుమతుల్లో నగరం అగ్రగామి
- ఐటీ, హెల్త్‌కేర్, సీడ్ ఎగుమతుల్లోనూ ముందంజ
- రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం
- రెరా చట్టంతో ఎస్టేట్ రంగంపై ప్రజల్లో విశ్వాసం
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

పారదర్శకత, బాధ్యతాయుత పాలన రియల్ ఎస్టేట్ రంగానికి బలమైన పునాది అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రెరా చట్టం వల్ల రియల్ ఎస్టేట్ రంగంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. హైదరాబాద్‌లో మూడు రోజులు జరిగిన క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడారు. హైదరాబాద్‌ను వ్యాక్సిన్ రాజధానిగా ఎదగడమేకాకుండా ఫార్మా, ఐటీ, హెల్త్‌కేర్, సీడ్ ఎగుమతుల్లో నగరం అగ్రగామిగా నిలిచిందన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్), రీజినల్ రింగ్ రైలు, మెట్రో విస్తరణ వంటి మెగా ప్రాజెక్టులు నగర కనెక్టివిటీని పెంచి కొత్త అభివృద్ధి అవకాశాలను కలిగిస్తాయని తెలిపారు. వరంగల్ విమానాశ్రయం పునరుద్ధరణ, ఆదిలాబాద్ ఎయిర్‌బేస్‌ను కమర్షియల్‌గా మార్చే ప్రయత్నాలు రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కేంద్రం నుంచి తెలంగాణ మౌలిక వసతుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్నాలజీ, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి జరుగుతోందని చెప్పారు. ప్రజలు దేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్న ప్రధాని పిలుపునకు స్పందించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.జయదీప రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల ప్రదర్శనలో 70కి పైగా డెవలపర్లు, 300కి పైగా రెరా అనుమతి ఉన్న ప్రాజెక్టులు పాలుపంచుకోగా.. డెవలపర్లకు సుమారు రూ.400కోట్ల వ్యాపారావకాశాలు వచ్చినట్టు తెలిపారు. ఈ ప్రదర్శనకు 50వేల మందికి పైగా సందర్శకులు వచ్చారు. కార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ ప్రతినిధులు బి.జగన్నాథరావు, కాంతి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మరో కుట్రకు తెరలేపుతున్న ప్రభుత్వం



మొదటిపేజీ తరువాయి..

వరద వస్తున్నదని, మధ్యాహ్నం తర్వాత కడెం ప్రాజెక్టుకు 1.5 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నదని పేర్కొన్నారు. నందిమేడారంలో కట్క ఒత్తితే రోజుకు రెండు టీఎంసీల నీళ్లు వచ్చి మిడ్ మానేరులో పడతాయని వివరించారు. అన్నపూర్ణ రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లు ఖాళీగా ఉన్నాయని, వెంటనే మోటర్లు ఆన్ చేయాలని వారం రోజుల క్రితమే ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాశానని తెలిపారు. అయినప్పటికీ ఆన్ చేయలేదని, ఇది ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమని మండిపడ్డారు. ఈ కారణంగానే గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని డ్యాము లు ఖాళీగా ఉన్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. నీళ్ల విలువ ఉత్తమ్, రేవంత్‌కు తెలియదని విమర్శించారు. రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖకు మంత్రి ఉన్నాడా? ఈ ముఖ్యమంత్రికి సోయి ఉన్నదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 30 టీఎంసీల మిడ్‌మానేరులో ఉన్నది కేవలం పది టీఎంసీలేనని, ఎల్‌ఎండీలో 24 టీఎంసీల్లో 7 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి ఈ ప్రభుత్వాన్ని నడపడం చేతనవడం లేదని విమర్శించారు. ఈ రిజర్వాయర్లు అన్నింటినీ నింపితే యాసంగిలో లక్షల ఎకరాల్లో పంట పండుతుందని పేర్కొన్నారు. ఎల్లంపల్లిలో ఏడు మోటర్లు నడిపితే 22,000 క్యూసెకులు మిడ్ మానేరుకు వస్తాయని, మూడు మోటర్లే ఎందుకు నడుపుతున్నారని నిలదీశారు. కాళేశ్వరం మోటర్లను ఆన్‌చేసి రిజర్వాయర్లను, చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గోసపుచ్చుకుంటున్నదని, ఎరువుల కోసం, పంట బీమా కోసం, కరెంటు కోసం, చివరికి నీళ్లు ఇచ్చేందుకు కూడా గోసపెడుతున్నదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రోజుకు రెండు టీఎంసీలు తెచ్చే వ్యవస్థను బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసి పెట్టిందని చెప్పారు. ఎరువుల బస్తాల కోసం రైతులు గత పదేండ్లలో ఎన్నడూ అరుగుల మీద పడుకోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనని మండిపడ్డారు. చెప్పులను లైన్‌లో పెట్టి అరుగుల మీద పడుకునే రోజులు మళ్లీ వచ్చాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. నీటి పారుదలశాఖ మాజీ మంత్రిగా రైతుల పక్షాన తాను పూర్తి అవగాహనతో మాట్లాడుతున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు. చిల్లర రాజకీయాలు మాని వరద నీటిని ఒడిసి పట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం పాటు పడాలని ప్రభుత్వానికి సూచించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లలో గేట్లు ఎత్తి నీళ్లను సముద్రంలోకి వదులుతున్నారని, కానీ మోటర్లను మాత్రం ఆన్ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కల్వకుర్తిలో మూడు మోటర్లకు బదులు ఒక్క మోటర్ మాత్రమే నడుపుతున్నారని పేర్కొన్నారు. మూడు మోటర్లు నడిపి రోజుకు 2,400 క్యూసెక్కులు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం 800 క్యూసెక్కులు మాత్రమే తీసుకుంటున్నారని తెలిపారు.

దేవాదుల విషయంలోనూ ఇలాగే చేశారని విమర్శించారు. దేవాదుల ఫేజ్-3 మోటర్లు ఇప్పటికీ నడవడం లేదని ప్రశ్నించారు.
దీనివల్ల వరంగల్ జిల్లాకు నష్టం జరుగుతున్నదని, కాళేశ్వరం మోటర్ ఆన్ చేయకుంటే కరీంనగర్, మెదక్, వరంగల్ జిల్లాలకు నష్టం జరుగుతుందని వివరించారు. ఇవన్నీ పట్టించుకునే తీరిక ప్రభుత్వానికి లేదని, వాటాలు పంచుకునేందుకు, ఢిల్లీకి తిరగడానికి, మంత్రుల మధ్య కొట్లాటలకే వారి సమయం సరిపోతున్నదని ఎద్దేవా చేశారు. మీడియా సమావేశంలో వేలేటి రాధాకృష్ణశర్మ, రాజనర్సు, మాణిక్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, భూపేశ్, కిషన్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, సోంరెడ్డి, ఎల్లారెడ్డి, రమేశ్, శ్రీహరి తదితర నాయకులు ఉన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

### మిగులు జలాల వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నంలో వచ్చిన భట్టి విక్రమార్క, మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు. అయితే, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును గట్టిగా సమర్థించారు. పోలవరం నుంచి వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలించి రాయలసీమను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరదల వల్ల తాము నష్టపోతున్నామని, అలాంటి వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగదని భరోసా




ఇచ్చారు. ఇదే పర్యటనలో, భట్టి విక్రమార్క ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం పౌర హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చడం ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపించారు. ఈ విషయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన విమర్శించారు.

# భారీ వర్షాలు, వరదల కారణంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**- అధికారులు, సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలి - యూరియా, ఫర్టిలైజర్స్, ఎరువుల, కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు - రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**







**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (సాక్ష్యం న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు వరదల కారణంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యంత్రాంగం ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, జిల్లాస్థాయి నుండి గ్రామస్థాయి వరకు సిబ్బంది ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలనీ, యూరియా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంత్రి సీతక్క అన్నారు, ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సంబంధిత అన్ని విభాగాల అధికారులతో వర్షాలు, వరదల పరిస్థితిపై ములుగు పర్యటన నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,మహబూబాబాద్ కలెక్టరేట్ నుండి కలెక్టర్, అధికారులు, సంబంధిత సిబ్బంది ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో వరదలు, వాగులు లో లెవెల్ వంతెనలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, గత సంవత్సరం వరదల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని, ఈసారి అలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, అన్ని విభాగాల సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు, మండల స్థాయిలో సంబంధిత అన్ని విభాగాల సిబ్బందితో కలిసి కమిటీ ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో రెవెన్యూ, పోలీస్ ,ఇరిగేషన్, ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులతో ఎమ్మెల్యేలు, ఎంపీలను, సీనియర్ అధికారులను నియమించాలని, వారి సూచనలు, సలహాల ప్రకారం పక్కా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు,అధికారులందరూ క్షేత్రస్థాయిలో వారి కార్య స్థానంలోనే ఉండాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలన్నారు,చెరువులు, వాగులు, కుంటల, వద్దకు ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, పర్యాటక ప్రాంతాల వద్ద పోలీస్ సిబ్బంది భారీకేట్స్ చెక్పోస్టులు నిర్వహించాలని, ఒక్క ప్రాణం నష్టం జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు, గత వరదల కారణంగా తాత్కాలిక మరమ్మతులు చేసిన చెరువులు కుంటలు యొక్క పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదాలను సిద్ధం చేయాలన్నారు,జిల్లాలో యూరియా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొంతమంది అసత్య, ఉద్దేశపూర్వక వార్త కథనాలు ప్రచురించడం జరుగుతుందని అలాంటివి చేయకూడదని సూచించారు, అందుకు జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల యొక్క వివరాలను సేకరించి వారికి అవసరం ఉన్న మేరకు యూరియాను సరఫరా చేయాలని సూచించారు,రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు, ఆగ్రోస్, తదితర షాపుల ద్వారా ఆన్లైన్ విక్రయాల వివరాలను సేకరించాలన్నారు, జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఫ్, బృందాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, అధికారులకు జిల్లా యంత్రంగానికి వర్షాలు, వరదలు, యూరియా తదితర అంశాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు,

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,** మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని, సిబ్బంది అందరికీ క్షేత్రస్థాయిలో ఉండే విధంగా ఆదేశాలు జారీ చేశామని, కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతానికి ఎలాంటి ఆందోళనకర పరిస్థితులు లేవని, ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉన్నామని మంత్రి వివరించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, ఆర్డిఓ కృష్ణవేణి, అన్ని మండల నుండి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- ఎస్ఐ సీహెచ్ రఘుపతి



**ఖానాపురం ఆగస్టు 17 (సాక్ష్యం న్యూస్ ) :** యువతరం చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఖానాపురం ఎస్ ఐ సీహెచ్ రఘుపతి అన్నారు. వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఖానాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బుదరావుపేట గ్రామంలో శనివారం రాత్రి జాగృతి పోలీస్ కళా బృందంచే పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ యువకులు గంజాయి డ్రగ్స్ ,గుట్కా వంటి మత్తు పదార్థాల బారిన పడవద్దన్నారు. గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారం అందించాలని తెలిపారు. మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు అన్నారు. బాల్య వివాహాలు, డయల్100, సీసీటీవీ కెమెరాలు, మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో, అలాగే వృద్ధులైనటువంటి తల్లితండ్రులను మంచిగా చూసుకోవాలని తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరించారు. సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి చెప్పినారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ ఐ నాగమణి, సభ్యులు, హెచ్ సీఎస్ విలియమ్,వెంకటేశ్వర్లు రత్నయ్య, హోంగార్డ్స్ శ్రీనివాస్,విక్రమ్ రాజు, నారాయణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడ యూరియా అందించడంలో ప్రభుత్వ వైఫల్యం

- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట ఆగష్టు16( సాక్ష్యం న్యూస్ ) :** ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించడంలో రైతులకు సరిపడా యూరియా అందించడం ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ప్రజా పోరాటాలు సమస్యలకు పరిష్కారం చూపుతాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం గటికే జమున అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో రైతులకు కావలసిన ఎరువులు రుణాలు సమకూర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి ప్రదర్శించకుండా వైఫల్యం చెందాయన్నారు. ఈ క్రమంలో రైతాంగం యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నారని కొంతమంది దళారులు దొడ్డి దారిన ఎక్కువ ధరకు విక్రయిస్తున్న పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడం వల్ల బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని ఉన్నతాధికారులు కలగజేసుకొని రైతులకు పంట రుణాలు ఇప్పించాలని కోరారు. మరోవైపు అధిక వర్షాల వల్ల నీరు నిలిచి దోమలు ఇతర క్రిమి కీటకాలు వ్యాపించి సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడుతుంటే ముందస్తు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. గ్రామాల్లో స్థానిక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని తక్షణమే నిధులను కేటాయించి పరిష్కారానికి దారి చూపించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో గుర్తించి పోరాటాలను చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజసాయబ్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంబ బాబురావు నాగెల్లి కొమరయ్య డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం కలకోట్ల యాదగిరి దామ సాంబయ్య బుడిమే సురేందర్ అల్లి సాబ్ కర్నే సాంబయ్య మార్త నాగరాజు బత్తిని కుమారస్వామి డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**ఖానాపురం ఆగష్టు17 (సాక్ష్యం న్యూస్) :** ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన దేశగానీ యశోద- చిన్న వీరయ్యల కుమారుడి సత్యబిజ్యోత్స్న వివాహ వేడుకకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఖానాపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట పుష్ప- సతీష్ దంపతులు కుమార్తె సుష్మ వెడ్స్ శ్రీకాంత్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహలక్ష్మి వెంకటనర్సయ్య , మాజీ మార్కెట్ చైర్మెన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఓడీసీయం ఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ ,జిల్లా నాయకులు వల్లెపు శ్రీనివాస్ ,ఖానాపురం సొసైటీ మాజీ వైస్ చైర్మన్ వేణు కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బంధారపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు , తదితరులు పాల్గోన్నారు.

## అసమానతలు లేని విద్య అందించడంలో ప్రభుత్వాలు విఫలం

- పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటీ పృథ్వీ



**ఖమ్మం ఆగష్టు17 (సాక్ష్యం న్యూస్ ) :** 79 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో కుల, మత, ఆర్థిక, అసమానతలు లేని సమానత్వ విద్యను అందించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు పూర్తిగా విఫలమయ్యారని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కంపాటి పృధ్వి, ఎస్.అనిల్ లు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధిని, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆక్షేపించారు. ఆగస్టు 15న ఢిల్లీలో నరేంద్ర మోడీ, హైదరాబాద్ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామంటూ దేశ ప్రజలకు బూటకపు మాటలు చెప్పి, మభ్యపెడుతున్నారని తెలిపారు. దేశాభివృద్ధి పట్ల ,పేద ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి విద్యార్థులందరికీ ఉచితంగా నాణ్యమైన అంతరాలు లేని సమాన విద్యను అందించాలని డిమాండ్ చేశారు.మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి కొమ్ముకాస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తూ, ప్రభుత్వ విద్యను భ్రష్టు పట్టించటంలో పోటీ పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా 8600 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు అనేక ఆర్థిక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం వలన విశ్వవిద్యాలయాలన్ని నేడు పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నాయన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, నరేందర్, సహాయ కార్యదర్శులు ఎస్.సాయికుమార్, గణేష్, సురేష్, వెంకటేష్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, అంగిడి కుమార్, మునిగల శివ, అజయ్, నాగరాజు, గౌతం, అషూర్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని

## మనూరు నుండి బయలుదేరిన గ్రామపంచాయతీ కార్మికులు

- గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

- మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలి



**నారాయణ ఖేడ్ ఆగష్టు 17( సాక్ష్యం న్యూస్)** గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సంగారెడ్డి జిల్లా మహాసభలకు బయలుదేరిన మనూరు మండల గ్రామపంచాయతీ కార్మికులు. ఈ సందర్భంగా మనూరు మండల అధ్యక్షులు బాలప్ప మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, వారికి నెల నెల సబ్బులు, సరుకులు, బెల్లం ,నూనె ఇవ్వకుండా కాలం గడుపుతున్న వారికి సరైన గుణపాఠం చెప్పటానికి, వారికి ఉద్యోగ భద్రత కల్పించే విధంగా చర్చించి రాబోయే మూడు సంవత్సరాల ప్రణాళిక వేయబోతున్నామన్నారు. అదేవిధంగా ఆన్లైన్లో నమోదు కానీ కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు బాలప్ప అంజయ్య సయ్యద్ దయానంద్ స్వామి బాలప్ప తుకారం తదితరులు ఉన్నారు

## మానవత్వం చాటుకున్న ప్రముఖ సామాజిక సేవకర్త డిఓం ప్రకాష్



**నారాయణ ఖేడ్ ఆగష్టు 17( సాక్ష్యం న్యూస్ )** హైదరాబాద్ ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నారాయణఖేడ్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన అస్రా బేగం డెంగ్యూ వ్యాధితో ప్లేట్లెట్స్ ఓ నెగిటివ్ ప్లేట్లెట్స్ పడిపోవడం వలన ఓం ప్రకాష్ గారి తెలియజేయడం జరిగింది. మానవ ధ్రుపాతంతో ప్రముఖ సామాజిక సేవకర్త,ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డి. ఓం ప్రకాష్ గారు వర్షానికి సైతం లెక్క చేయకుండా నారాయణఖేడ్ నుండి హైదరాబాద్ నగరానికి వెళ్లి తన అరుదైన ఓ నెగిటివ్ గ్రూప్ ప్లేట్లెట్స్ ను అందియడం జరిగింది. ఓం ప్రకాష్ గారు చేసే సేవల గురించి నారాయణఖేడ్ ప్రాంతం మే కాకుండా సంగారెడ్డి జిల్లా వాసులు ఓం ప్రకాష్ గారిని అభినందిస్తున్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో సేవా అనగానే గుర్తుకొచ్చే మొదటి వ్యక్తి డి ఓం ప్రకాష్ గారు అని ప్రజల యొక్క నానుడి

ఎమ్మార్పీఎస్ జిల్లా

## నాయకులకు శాలువాతో ఘనంగా సన్మానం



**నారాయణఖేడ్,ఆగస్టు 17, ( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ లో ఆగస్టు 15 న దేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సు విజయవంతం కావడానికి సహకరించిన వారికి చాప్టా(బి) మాజీ సర్పంచ్ ప్రకాష్ మనోహర్ కు, సంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ జంమ్గీ జాన్ మాదిగ కి , తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లాల్ కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్రోల అంజి మాదిగ,ఎమ్మార్పీఎస్ తడ్కల్ కోశాధికారి ఎర్రోళ్ల డేవిడ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చిలక గంగారం మాదిగ, ప్రధాన సలహాదారు రాజు మాదిగ, సాల్మన్ మాదిగ, శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. సహకరించిన గ్రామస్తులందరికీ ఎమ్మార్పీఎస్ మహిళ విభాగం నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విజేత హై స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**నారాయణ ఖేడ్ ఆగష్టు 17( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణ, రాధల వేషధారణతో ఆకట్టుకుని అందరినీ అలరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, భజనలతో వేదికను కలకళాలడించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుని జీవితచరిత్రలోని ధర్మం, న్యాయం, నీతి ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలవాలి. విద్యతో పాటు సంస్కారం, సంప్రదాయాలను కూడా పిల్లలు అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 17 (సాక్ష్యం న్యూస్ )** సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఆదివారంనాడు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు, రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున జిల్లా స్థాయి అధికారులందరూ ప్రత్యేక అధికారులుగా నియమించబడి క్షేత్రస్థాయిలో ఉండటం వలన జిల్లా కేంద్రంలో ఎవరు ఉండరు, కావున ప్రజల సౌకర్యార్థం ఈ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు, జిల్లాలోని ప్రజలు గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయమునకు రావద్దని ఆయన కోరారు.

## మధ్యవర్తిత్వం ద్వారా కోర్టుల కేసులను తగ్గించవచ్చు

– హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సామ్ కోషి



**హన్మకొండ ఆగష్టు 17(సాక్ష్యం న్యూస్ ) :** మధ్యవర్తిత్వం ద్వారా కోర్టుల కేసులను గణనీయంగా తగ్గించవచ్చని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషి పేర్కొన్నారు. సుబేదారిలోని డి.సి.సి. బ్యాంక్ లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల న్యాయవాదుల కోసం 40 గంటల శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ సామ్ కోషి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతుందని, ఇరువైపుల మధ్య శాంతి, సామరస్యాన్ని నెలకొల్పుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా మధ్యవర్తిత్వాన్ని విస్తరించడానికి ప్యానల్ న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు పనిచేయాలని సూచించారు. హైకోర్టు న్యాయమూర్తి జే. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కక్షిదారులు తమ కోపతాపాలను పక్కన పెట్టి సమస్యలను పరిష్కరించుకునేలా మధ్యవర్తిత్వం ఉపయోగపడుతుందని తెలిపారు. వాణిజ్య, వ్యక్తిగత సంబంధాలు చెడిపోకుండా కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, డా. బి. పట్టాభిరామా రావు, న్యాయమూర్తులు నారాయణ బాబు, మనీషా శ్రావణ్ ఉన్నమ్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం. సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స. జనార్ధన్, బైరపాక జయాకర్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కొంతన్‌పల్లిలో గంగపుత్ర సంగం

## ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు


ముఖ్య అతిథులుగా చింతల కర్ణాకర్ రెడ్డి



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని కొంతన్ పల్లి గ్రామంలో ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు.గంగపుత్ర సంగం సభ్యులు నిర్వహించిన జల పందిరి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి పాల్గొనగా వార్డు మెంబర్ గుండు శంకర్ చింతల కర్ణాకర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం ప్రెసిడెంట్ గుండు వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ పెంటం యాదగిరి, పెంటం శ్రీరాములు,పెద్దిపల్లి వెంకటేష్, మంగినపల్లి మహేష్ ,మంగినపల్లి ఆనంద్, పెంటమ్ సత్తయ్య, గుండు నాగేష్, పెద్దిపల్లి పెద్ద వెంకటేష్, నాగేష్, బిక్షపతి, రమేష్, అరుణ్ కుమార్, రమేష్, వెంకటేష్,శేఖర్, గోపాల్, మహేష్, నాగేష్, లక్ష్మణ్, ముత్యాలు, వేణు, రాములు, గంగపుత్ర సభ్యులు సి కె ఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి

– వరంగల్ జిల్లా వైద్యాధికారి సాంబశివరావు



**వరంగల్, (సాక్ష్యం న్యూస్)** వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ విధులను నిర్వర్తించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ గ్రామాలలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, స్టాఫ్ నర్స్ హేమలత, హెల్త్ అసిస్టెంట్ శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రుడుని పరామర్శించిన తక్కళ్లపెల్లి



**ఖానాపురం ఆగష్టు 17(సాక్ష్యం న్యూస్ ) :** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రుడిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు పరామర్శించారు. ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన సింగర బోయిన మురళి సొంత పనులు చూసుకొని నర్సంపేట నుండి అశోక్ నగర్ కు వస్తుంటే ప్రధాన రోడ్డుపై ట్రాక్టరు ఢీకొట్టగా తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం తలకు బలమైన గాయాలు తగలడంతో మెరుగైన వైద్యం కోసం హన్మకొండ కు తీసుకెళ్లవలసిందిగా డాక్టర్లు సూచించగా హన్మకొండలోని ఆరేపల్లిలోని ప్రతిమ రిలీఫ్ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. కాగా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రుడిని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు ప్రత్యక్షంగా కలిసి ఆరోగ్య స్థితిగతులను కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స అందిస్తున్న న్యూరో సర్జన్ డాక్టర్ ను బాధిత మురళి యొక్క స్థితిగతిపై మాట్లాడి మెరుగైన వైద్యని అందించవలసిందిగా డాక్టర్ ని కోరడం జరిగింది. మురళి తల్లిదండ్రులు మల్లమ్మ వెంకన్న లను ఓదార్చి పోలీస్ స్టేషన్ ద్వారా తగు న్యాయం చేసేటట్టుగా తగు న్యాయం చేస్తారని ధైర్యం చెప్పడం జరిగింది. తన వెంట అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు కూస మునిందర్,బీసీ సెల్ అధ్యక్షులు కదురు సారయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్, నడిపెల్లి భరత్,జాడి కిరణ్ ,దొడ్డ కిరణ్,నిమ్మల రమేష్,దుర్గం సతీష్,సింగర బోయిన లచ్చయ్య,పోలు రవి పలువురు మహిళలు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

– మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**ఆగస్టు 17 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** స్థానిక మండల కేంద్రములో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కందగట్ల ఉప్పలమ్మ మరియు బాద ఐలమ్మ ల చిత్ర పటాలకు ఆదివారము మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.కార్యక్రమములో ఓలాద్రి మల్లారెడ్డి, వీరబోయిన కిషోర్, బండి రాము, వెంకన్న, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– జిల్లా ఎస్పీసుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 17 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎడ్జెర్ల చెరువు, పురుషోత్తమ గూడెం బ్రిడ్జి ని సందర్శించిన జిల్లా ఎస్పీసుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ పోలీస్ అధికారులకు,ప్రజలకు తగు సూచనలు చూసిన ఎస్పీ.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లా కురుస్తున్న భారీ వర్షాల వలన వాగులు, చెరువు లు ఉధృతంగా ప్రవహిస్తున్నందున స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు,వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దనిసూచించారు. అనవసర ప్రయాణాలు చేయవద్దు అని సూచించారు అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, సమాచారం అందిచాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు,వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధిం చడం జరిగిందని సూచించామని తెలిపారు.అలాగే రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందనీ, ప్రజలు కూడా గ్రామాలలో/ పట్టణాలలో పాత ఇళ్లు, గుడిసెల్లో, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.అలాగే ఎడ్జెర్ల వాగు పరివాహక ప్రాంతం ,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువులు కాపరులు అటువైపు గానీ , వాగులు, వంకలు వైపు వెళ్లవద్దని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు బ్లూ కోల్టు, పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించిచారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లోఈ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు.అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్ట్లు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నారు .వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు అన్నారు. ఈ సందర్భనలో ఎస్పీ వెంట సీఐ రాజ్ కుమార్ ,ఎస్ఐ , సిబ్బంది ఉన్నారు.

# రైతుల యూరియా సమస్యను పరిష్కరించాలి

– పలు సహకార సంఘాల కేంద్రాలను సందర్శించిన మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్










**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 17 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లాలో పలు రైతువేదికలు,సహకార సంఘాల కేంద్రాలను సందర్శించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫర్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్ సందర్శించారు. రైతులకు సరిపడా యురియా అందించాలంటూ మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి,నెల్లికుదురు, తొర్రూర్, మరిపెడ,డోర్నకల్, కురవి,కేసముద్రం, మహబూబాబాద్ మండల కేంద్రాల్లోని రైతు వేదికల వద్ద,సహకార సంఘాల కేంద్రాలహెదుట రహదారి పైహారైతులుహా రాస్తారోకో చేపట్టాల్సిన ఖర్మ ఏంటని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు కలెక్టర్ వెంటనే సత్వర చర్యలు తీసుకుని రైతుల సమస్యలు తీర్చాలనిహానేషనల్ హ్యుమాన్ రైట్స్ ఫర్ జస్టిస్ జాతియ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల భారీహావర్షాలు కురుస్తుండడంతో మొక్క జొన్న, వరి సాగు చేసే రైతులకు సరైన సమయమంలో యూరియా ఎంతో అవసరమవుతున్న నేపథ్యంలో ఎరువుల కోసం రైతులు క్యూలైన్ లో నిల్చోవాల్సిన దుస్థితి,ధర్నాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ధ్వజమెత్తారు.రైతులకు తమ ఆధార్ కార్డుకు రెండు బస్తాలు యూరియా అందచేయడంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నరన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు సరిపడా యురియాను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దె వీరభద్రం, మహబూబాద్ జిల్లా కమిటీ సభ్యులు గాదె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటి నిరసన వ్యక్తం


## చేసిన 8 వ వార్డు కాలనీవాసులు


అధికారులు మా కాలనీ గుర్తుంచుకొని రోడ్డు వేయండి



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణం హనుమాన్ నగర్ కాలనీ వాసులు రోడ్డుపైన మొక్కలు నాటి నిరసన వ్యక్తం చేశారు అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని మునిసిపాలిటీ టాక్స్ లు కట్టడం జరుగుతున్నదని అన్నారు ఈ రోడ్డు కాలనీవాసులకు ప్రధానమైన రోడ్డు రోడ్డు పరిస్థితి బాగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రతి సంవత్సరం వర్షాల కారణంగా కాలనీవాసులకు ప్రమాదకరంగా మారిన రోడ్డు ఉదా : విద్యుత్ తీగలు ప్రమాదకం గా మారిన పరిస్థితి వీధిలైట్లు వెలగకపోవడం మురికి కాలువలు ప్రమాదవశాత్తుగా మారడం కాలనీకి ఇది ఒక పరీక్ష గా మారిందని అన్నారు ఆటోలు కాలనీ లోపలికి రాని పరిస్థితి ఇక్కడ పాఠశాలలు ఉన్నాయి మహాత్మ జ్యోతిబాపూలే మహిళల వసతిగృహం మరియు ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాల మరి రోజు ఈ రోడ్డు వెంబడి బస్సులు ప్రయాణిస్తూనే ఉంటాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వేయగలరని కాలనీవాసులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు.

## వివాహా రిషెప్షన్ వేడుకకు హాజరైన పలువురు ప్రముఖులు





**సికింద్రాబాద్, ఆగస్టు 17 (సాక్ష్యం)...** సికింద్రాబాద్ నియోజక వర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ముత్యాల గీతాదయా కర్ రావు కుమారుడు కన్నాధ, వరలక్ష్మీ పావనీల రిషెప్షన్ వేడుక కారా□నా లోని కె జె ఆర్ వైస్రాయి గార్డెన్స్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, ఎమ్మార్పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ, తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్. దళిత సంఘర్షణ సమితి అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తదితరులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ముత్యాల దయాకర్ రావు, మల్లిగారి కుటుంభాల బంధుమిత్రులు, హ్నేహితులు పాల్గొన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్,మంద కృష్ణ మాదిగ, ఎమ్మెల్యే శ్రీ గణేష్,ఎమ్మెల్యే బి.లక్ష్మా రెడ్డి,ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం,ప్రొఫెసర్ కృష్ణ చైతన్య పులి రవి కుమార్, సీనియర్ ప్రొఫెసర్ నీట్ వరంగల్, జ్యోతి రెడ్డి, అమీన్‌పూర్ కమీషనర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

### ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రజలకు

## సహాయక చర్యలు కలెక్టర్ రాహుల్ రాజ్

– వర్షాలు వరదలు సహాయక చర్యలు భాగంగా కలెక్టరేట్

కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ను ఆయన ఆదివారం పరిశీలించారు

**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 17 ఆగస్టు** కంట్రోల్ రూమ్ ద్వారా ఫిర్యాదుల రిజిస్టర్ ను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సహాయం అందించడానికి, అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి అధికారుల యంత్రాంగం సిద్ధంగా ఉందో లేదో తెలుసుకుంటామని .వరదలు వచ్చినప్పుడు లేదా వచ్చే అవకాశం ఉన్నప్పుడు చేపట్టే నియంత్రణ చర్యలకు కంట్రోల్ రూమ్ .ఉంటుందన్నారు ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే వారిని కలిసి తెలుసుకుని, తగిన సహాయం అందించడానికి సహాయపడుతుందన్నారు.



# సత్రాలను తలపిస్తున్న ఎర్రగొండపాలెం ప్రభుత్వ బీసీ బాలురు వసతిగృహం..?

- పరిశీలిస్తే బాలుర బీసీ సం"క్షామ" వసతి గృహం..?
- అది పేరుకు మాత్రమే సంక్షేమ వసతి గృహం..?
- అక్కడి విద్యార్థుల కష్టాలు వర్ణనాతీతం..?
- విషపురుగుల మధ్య విద్యార్థుల జీవనం..?
- వీధి కుక్కలతోనే విద్యార్థుల భోజనం..?
- బహిర్భూమికి కేంద్రంగా మారిన స్మశానం..?
- జైలును తలపిస్తున్న వసతి గృహం..?
- నిమ్మకు నీరెత్తినట్లుగా డివిజన్ స్థాయి అధికారి వైనం..?
- ఓ లస్కర్‌కు ఉండిగం చేస్తూ..
వాపు చూసి బలుము అని మోసపోతున్న ఓ వార్డెన్ తీరు..?

**ఒంగోలు బ్యూరో ఇంచార్జీ : సాక్ష్యం** వివరాల్లోకి వెళితే ప్రకాశంజిల్లా ఎర్రగొండపాలెంలో గల బాలుర బీసీ వసతి గృహం అధికారుల నిర్లక్ష్యానికి,బాధ్యత లేని సిబ్బంది యొక్క అలక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని చెప్పుకోవడానికి కూడా సిగ్గుపడేంతగా వసతి గృహ వాతావరణం ఉండడం బీసీ సంక్షేమశాఖకు సిగ్గుచేటు అనే చెప్పుకోవాలి.పై అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో లెక్కలేని తనంతో విధులు నిర్వహిస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ పై ఎన్ని అభియోగాలు వస్తున్నప్పటికీ,జవాబుదారీ లేని తనంతో ఇష్టానుసారంగా విధులు నిర్వహించడం గమనార్హం.మీడియా ముందు తల్లి ప్రేమను నటిస్తూ, విద్యార్థుల పై సవతి తల్లి ప్రేమను చూపించడం ఈ హాస్టల్ వార్డెన్ ప్రత్యేకత.ఒక ప్రభుత్వ సంక్షేమ అధికారి అయి ఉండి,వసతి గృహానికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తులని పిలిపించుకుని తన ఆఫీసు రూములో రాజకీయ కలాపాలు అలాగే వర్గ కలాపాలు ఎందుకు నిర్వహిస్తున్నాడో,రాష్ట్ర సంక్షేమ శాఖకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.వసతి గృహంలోకి విష పురుగులు వస్తున్నాయని భయపడి పోయిన విద్యార్థులు ఎన్నిసార్లు వార్డెన్ కు కంప్లైంట్ చేసినా,విని విననట్లుగా నటిస్తూ,నిజాలు మీడియా ముందు చెప్పిన పిల్లలను విచక్షణా రహితంగా తన సిబ్బంది చేత వంటి మీద వాతలు పడేలా కొట్టించిన వార్డెన్ తీరుపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల వ్యక్తిగత కార్యకలాపాలు ముగించుకోవడానికి దగ్గరలోనే ఉన్న స్మశాన వాటిక దిక్కైపోయిందని,అసలు ఇది ప్రభుత్వ సంక్షేమ గృహమా,లేక సమస్యల సంక్షోభ గృహమా అని తల్లిదండ్రులు వాపోతున్నారు.మరోపక్క వసతి గృహానికి చుట్టూ కంచెగాని,కాంపౌండ్ వాలు గాని లేకపోవడంతో రాత్రి సమయంలో ఎవరెవరు వచ్చి పోతున్నారో తెలియక గృహంలోని విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ భయభ్రాంతులకు గురవుతున్నప్పటికీ,అక్కడి సిబ్బంది పట్టిపట్టనట్లుగా ఉండడం ఏమిటని,రేపటి రోజు తమ పిల్లలకు ఏదైనా హానీ జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు విష జ్వరాల బారిన పడినప్పటికీ వారికి ఫస్ట్ ఎయిడ్ కిట్ లేకపోవడం అత్యంత విచారకరం. విద్యార్థులు నిద్రించడానికి ఐరన్ బెడ్స్ అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని విప్పదీసి ఒక మూలన పడేయడం,విద్యార్థులను కటిక నేల మీదే పడుకోబెట్టడమేమిటని అసలు ఇక్కడి వాతావరణంలోని విద్యార్థులను చూస్తే జైల్లో మగ్గిపోతున్న ఖైదీలుగా ఉన్నారేగాని విద్యార్థులుగా లేరని,విద్యార్థుల పట్ల మీరు ఇంత వివక్ష ఎందుకు చూపిస్తున్నారని,ఇదేనా మీ ఉద్యోగ ధర్మం అని ప్రశ్నించిన జర్నలిస్టులను ఏక వచన అసభ్య పదజాల పదాలతో అవమానించినట్లు మాట్లాడడం, నీకు దిక్కున చోట చెప్పుకో,నీకు నచ్చిందే రాసుకో అని అక్కడ ఉన్న సిబ్బంది అంటున్నారు అంటేనే, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మరియు హాస్టల్ వార్డెన్ ల తలబిరుసుతనం ఏ పాటిదో మనకు అర్థమవుతుంది.వసతి గృహం చుట్టూ అపరిపరిశుభ్రంతో పాటు,మురికి కంపుకొట్టే దుర్వాసనల మధ్య విద్యార్థులు తమ జీవనం గడపడం నిజంగా శోచనీయం.రూల్స్ అండ్ రెగ్యులేషన్ ప్రకారంగా ఒక సంక్షేమ వసతి గృహానికి ఎన్ని వసతులు ఉండాలో,వాటిలో ఏ ఒక్కటి లేకపోయినప్పటికీ అన్ని వసతులు ఉన్నట్లుగా బోగస్ రికార్డు లెక్కలు చూపిస్తున్న వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని,అతనిని వెనకేసుకొస్తున్న అధికారులపై కూడా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.పేపర్లో వచ్చిన వార్తల ఆధారంగా హాస్టల్ ను విజిట్ చేయడానికి వచ్చిన డివిజనల్ అధికారి అక్కడి విద్యార్థులతో మాట్లాడి నిజ నిజాలు తెలుసుకొని విద్యార్థులని వాతలు పడేలా కొట్టిన విషయం నిజమేనని తెలుసుకున్నప్పటికీ హాస్టల్ వార్డెన్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పర్యవేక్షణ నిమిత్తం వచ్చిన డివిజనల్ స్థాయి అధికారి ఎర్రగొండపాలెం బీసీ వసతి గృహానికి ఎనభై లక్షలు మంజూరు చేయిస్తానని హాస్టల్ సిబ్బందికి ఇచ్చిన హామీని డివిజనల్ అధికారి ఎప్పుడు నెరవేరుస్తారో చూడాల్సివుంది..?






# సచివాలయం ముందు మరో విగ్రహం

– మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్ ) :** హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద సీఎం, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ నిలువెత్తు విగ్రహానికి భూమి పూజ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంపు కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. గీత కార్మికులకు భద్రతకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేసుకుంటున్నామని చెప్పారు. సర్వాయి ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు.

**బహుజన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న**

బహుజన ధీరుడు గోల్కొండ ఖిలాను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి ఘన నివాళులు అర్పించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్ నాయకత్వంలో సర్వాయి పేటలో పాపన్న గౌడ్ నిర్మించిన కోటను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రూ.4.5 కోట్లతో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని చెప్పారు. సర్వాయి పాపన్న గౌడ్‌ను నేటి సమాజం స్పూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

## భారీ వర్షాలు, వరదల కారణంగాసామాన్య ప్రజలకు
# ఎలాంటి ఇబ్బందులు లేకుండాచర్యలు తీసుకోవాలి


– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 17 ఆగస్టు** ఆదివారం టేక్మాల్ మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పెద్ద చెరువు అలుగు పారి టేక్మాల్ టు దానోరా రోడ్డు వరద ప్రవాహం గురైన ప్రాంతాన్ని , పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వానల నేపథ్యంలో ప్రాజెక్టులు చెరువులు నిండుకుండలా మారాయని ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కాకుండాచూస్తున్నామన్నారు. .ప్రమాదకరంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. రోడ్ల మీద నీరు పూర్తి స్థాయిలో తగ్గే వరకూ ప్రజలు బయటకు రాకూడదని, సహాయక చర్యల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ తాసిల్దార్ తులసీరామ్, ఆర్ అండ్ బి ఈ సర్దార్ సింగ్, ఈ.ఈ ఇరిగేషన్ శ్రీనివాసులు, సంబంధిత పంచాయతీ సెక్రటరీలు, సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలు ప్రజలలో
# ఐక్యతను భక్తి భావాలను పెంపొందిస్తాయి

– చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తుల విప్లవ్ గౌడ్





**చౌటుప్పల్ ఆగస్టు 17 (సాక్ష్యం )** బోనాల ఉత్సవాలు ప్రజలలో ఐక్యతను భక్తి భావాలను పెంపొందిస్తాయని చౌటుప్పల్ మాజీ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బోనాల మహోత్సవం సందర్భంగా. తంగడపల్లి రోడ్డులో గల శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లికి బత్తుల విప్లవ్ గౌడ్ – వాణి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ బోనాల ఉత్సవాన్ని ప్రతి సంవత్సరం దేవస్థాన కమిటీ అంగరంగ వైభవంగా కొనసాగించడం అభినందనీయమని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ వేడుకలకు తాను హాజరవుతున్నట్లు తెలిపారు, ముత్యాలమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై కురవాలని,హాతనవంతుగా దేవస్థానం అభివృద్ధికి అన్ని విధాలాహా సహకరిస్తానని హామీ ఇచ్చారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చి బోనాల ఉత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్న దేవస్థానం అధ్యక్షులు సంద గళ్ళ సతీష్ గౌడ్, మరియు దేవస్థాన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తోర్పునూరి రవి గౌడ్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారితో పాటు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ బత్తుల విప్లవ్ గౌడ్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ సంస్కృతిక
# విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయి

– మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్



**చౌటుప్పల్ ఆగస్టు 17 (సాక్ష్యం)** తెలంగాణ సాంస్కృతిక విలువలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో బోనాల మహోత్సవం సందర్భంగా పబ్బు రాజు గౌడ్, శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. దేశ విదేశాలలో సైతం బోనాల జాతర జరుపుకుంటున్నారంటే అందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సాంప్రదాయాలే దానికి నిదర్శనం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బోనాల జాతర తెలంగాణలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో మునుగోడు నియోజకవర్గం లో ప్రజలను చల్లగా చూడాలని ఆయన వేడుకున్నారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారు చూడాలని అన్నారు. ఆ అమ్మవారి ఆశీర్వాదంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి – లక్ష్మి దంపతులు కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మల్కాజిగిరి బాబు, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్,పబ్బు రాజు గౌడ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# బీజేపీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడుగా మైల నరసింహ



**చిట్యాల ఆగస్టు 17 (సాక్ష్యం)** బీజేపీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షునిగా గుండ్రా%శీ%పల్లి గ్రామానికి చెందిన మైల నరసింహ ఎన్నికయ్యారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.నాగం.వర్షిత్ రెడ్డి ప్రకటించిన జిల్లా కమిటీలో నరసింహను ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులకు, నాయకులకు,పార్టీ కార్యకర్తలకు కృత్జతలు తెలిపారు.తనపై నమ్మకంతో పార్టీ పెట్టిన బాధ్యతను పార్టీ విధానాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా క్రమశిక్షణతో శక్తివంచన లేకుండా పూర్తి సమయం కేటాయించి కార్యకర్తలకు,ప్రజలకు అందుబాటులో ఉంటూ,అన్ని స్థాయిల్లో అందర్నీ కలుపుకుని సమన్వయం చేస్తూ ప్రజలపక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పరిష్కారానికి తనవంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తిస్థాయిలో పార్టీని సమాయత్తం చేసి అత్యధికంగా పోటీచేసి గెలుపుదిశగా కృషి చేస్తామని తెలిపారు.గతంలో ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉండి బాల్యం నుండి స్వయంసేవక్ గా,ఏబీవీపీ లో నల్లగొండ,వరంగల్,భాగ్యనగర్ లో ఫుల్ టైం వర్కర్ గా పనిచేసి, బీజేవైఎం లో నల్గొండ పార్లమెంట్ ఇంచార్జిగా, జనగామ జిల్లా ఇంచార్జి గా పనిచేస్తూ,నకిరేకల్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ గా పనిచేయడం జరిగింది.

# లారీ డ్రైవర్స్ వేతన పెంపుపై హర్షం వ్యక్తం చేసిన జిట్ట నగేష్



**చిట్యాల ఆగస్టు 17 (సాక్ష్యం)బీ** చిట్యాల రైస్ మిల్లు లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ నూతన వేతన ఒప్పందం చేసి,నెలసరి వేతనాలు యాజమాన్యం పెంచడం పట్ల సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ హర్షం వ్యక్తం చేశారు. చిట్యాల లో ఆదివారం నాడు రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కు, రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ మధ్య చర్చలు జరిపి నూతన ఒప్పందం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లారీ డ్రైవర్లకు నెలకు 2250 రూపాయలు ఉన్న వేతనాలపై అదనంగా ఇవ్వడానికి యజమానులు అంగీకరించినట్లు నగేష్ తెలిపారు .లారీ డ్రైవర్లకు ప్రస్తుతం ఉన్న రేట్లపై భత్తా నాన్ లోకల్ ట్రిప్పుకు 30 రూపాయలు,లోకల్ ట్రిప్పుకు 20 రూపాయలు అదనంగా ఇవ్వడానికి మిల్లు యజమానులు పెంచినారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ తరపున చిట్యాల అధ్యక్షులు హన్మంతు, కార్యదర్శి పోలా పెద్దయ్య యజమానుల సంఘం నాయకులు పందిరి శ్రీనివాసులు ఉండగా, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మధ్యవర్తి గా వ్యవహరించగా ,లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కొన్ రెడ్డి నరసింహ, కొత్తపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. లారీ డ్రైవర్ల వేతనాలు పెంచడానికి అంగీకరించిన రైస్ మిల్లు యజమానులకు నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్
## దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు: పందిరి నాగిరెడ్డి

**కోదాడ ఆగస్టు 16:** సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ,ధనలక్ష్మి ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శనివారం కోదాడ మున్సిపాలిటీ పరిధఇలోని కొమరబండలో వారి స్వగృహం లో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి,యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావులు శాలువాతో సన్మానించి,స్వీట్స్ అందజేసి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ దంపతులు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.

# సమస్యపై స్పందించిన అధికారులు



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 17(సాక్ష్యం)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పరిధిలో నేడు ప్రకాష్ నగర్ 8వ వార్డు వాటర్ ట్యాంక్ దగ్గర విద్యుత్ స్తంభం రోడ్డు మధ్యలో ఉండటం వలన అక్కడ ఉన్న స్థానికులు ఈ విషయాన్ని స్థానిక ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్ తెలియపరచగానే వెంటనే స్పందించి అక్కడ ఉన్న సమస్యను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వివరించగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధించిన అధికారులతో మాట్లాడి అక్కడ ఉన్న సమస్యను పరిష్కారం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అప్పుడు అధికారులు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తీసి పక్కకు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్ మరియు సిబ్బంది స్థానికులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల
# రిజర్వేషన్ల కోసం బీసీల సత్యాగ్రహ దీక్ష



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 17 ( సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు25 న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నారు ఈ దీక్షకు బీసీలు భారీగా తరలి రావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేంతవరకు పోరాటం ఆపం అన్నారు అన్ని రకాల బిసి కుల సంఘాలు ఐక్యమత్యంగా కలిసి చలో హైదరాబాద్ సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు మిర్యాలగూడలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన ఈ మేరకు మాట్లాడారు.

## ఆర్థికసహాయం
# అందజేసిన కూరెళ్ళ లింగస్వామి

ఇచ్చిన మాట ప్రకారం 10116 అందజేత



**చిట్యాల ఆగస్టు 17 (సాక్ష్యం)** చిట్యాల పట్టణంలో ఇందిరానగర్ కు చెందిన ఉప్పలపేల్లి శారదమ్మ యాదయ్య కూతురు నాగమణి వివాహానికి రు 10116 లు అందజేసిన ఏడో వార్డు కౌన్సిలర్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి అనంతరం మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వార్డులోని ప్రతి ఆడపిల్ల పెళ్ళికి తన వంతు సహాయంగా రు10116 ఇస్తానని మాట ప్రకారము వివాహానికి హాజరై నగదు ఇవ్వడం జరిగింది.

## తమ్మర వాగులో వ్యర్థాలు
# వేయకుండా చర్యలు తీసుకోవాలి

సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్





**కోదాడ ఆగస్టు 17 (సాక్ష్యం)** మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర వాగులో వ్యర్థాలు వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు గుర్రపు డెక్క తొలగించాలని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు వచ్చినప్పుడు వరద నీరు తమ్మర వాగులో ప్రవహించలేక చుట్టుపక్కల ప్రాంతాలను ముంచెత్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారని వాపోయారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



## శాంసన్‌ను ట్రేడింగ్‌లో తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్న కేకేఆర్

2026 ఐపీఎల్ ట్రేడింగ్ హీట్ ఇప్పట్నుంచే మొదలైనట్లు కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్ స్టార్ ప్లేయర్ సంజు శాంసన్ ఆ ఫ్రాంచైజీని విడిచిపెట్టేందుకు రెడీ అయ్యాడంటూ కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అతడిని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ట్రేడ్ చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ రేస్‌లోకి మరో ఫ్రాంచైజీ వచ్చింది.కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు శాంసన్‌ను ట్రేడింగ్‌లో తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. 2024లో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టిన శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ గతేడాది వదులుకుంది. దీంతో 2025 ఎడిషన్‌లో ఆజింక్యా రహానే కెప్టెన్సీలో కోల్‌కతా బరిలోకి దిగింది. కానీ, ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది.అందుకే కేకేఆర్ ఫ్రాంచైజీ కెప్టెన్ కోసం చూస్తోంది. ఈ క్రమంలోనే శాంసన్‌ను తీసుకుంటే కెప్టెన్ సమస్య తీరిపోతుందని భావిస్తోంది. అందుకే రాజస్థాన్‌కు కోల్‌కతా భారీ ఆఫర్ కూడా ఇచ్చిందని సమాచారం. శాంసన్ ఒక్కడిని ఇస్తే, అతడికి బదులుగా తమ జట్టులో నుంచి ఇద్దరు ప్లేయర్లను ఇచ్చేందుకు కేకేఆర్ ఓకే చెప్పిందని తెలుస్తోంది.2024 మెగావేలానికి ముందు రాజస్థాన్ శాంసన్‌ను రూ.18 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఇప్పుడు అతడిని ట్రేడింగ్‌లో వదులుకోవాలనుకుంటే, అంత మొత్తానికి సరిపడేంత ఆటగాళ్లనే తీసుకోవాలి. ఈ నేపథ్యంలో శాంసన్‌ను ఇచ్చేసి, చెన్నై నుంచి రవీంద్ర జడేజా లేదా శివమ్ దూబెను తీసుకుంటామని అడిగిందట. కానీ సీఎస్కే మేనేజ్‌మెంట్ దానికి నో చెప్పిందట.ఇక ఇప్పుడు కేకేఆర్ ఆఫర్ మాత్రం రాజస్థాన్‌కు కలిసొచ్చేలా ఉంది. తమకు ఇద్దరు ఆటగాళ్లతోపాటు ఇంకా క్యాష్ కూడా వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే కోల్‌కతా రఘువంశీ, రమణ్‌దీప్ సింగ్‌ను వదులుకోవాలని అనుకుంటుందట. గత మెగావేలంలో రమణ్‌దీప్‌ను రూ.4 కోట్లకు, రఘువంశీని రూ.3 కోట్లుకు కొనుగోలు చేసింది. అంటే వీళ్ల విలువ రూ.7 కోట్లే. ఈ లెక్కన కేకేఆర్ ఆఫర్‌కు రాజస్థాన్ ఓకే చెబితే, ఇద్దరు ప్లేయర్లతోపాటు రూ.11 కోట్ల క్యాష్ కూడా రిటర్న్ వస్తుంది.అలా శాంసన్‌ను తీసుకొని అతడికే కేకేఆర్ కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అలాగే జట్టులో వికెట్ కీపర్ కొరత కూడా ఉంది. కాబట్టి అది కూడా సంజుకు కలిసొచ్చే అంశమే. అలాగే ఆర్ఆర్‌కు ఫినిషర్ అవసరం ఉంది. అందుకే రమణ్‌దీప్ సింగ్ లేదా రఘువంశీని తీసుకొని బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉందనేది విశ్లేషకుల అంచనా. రమణ్‌దీప్ బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్ కూడా చేయడం ఎక్స్ ట్రా క్వాలిఫికేషన్. అందుకే రాజస్థాన్ ఈ ట్రేడింగ్‌ను తెలివిగా వాడుకోవాలి ప్లాన్ చేస్తుందట!చెన్నై సూపర్ కింగ్స్ కూడా శాంసన్‌ను తీసుకోవాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టులో రవిచంద్రన్ అశ్విన్ కూడా తనను వదిలేయాలని సీఎస్కేకు రిక్వెస్ట్ చేశాడట. ఈ క్రమంలోనే అశ్విన్‌ను ఇచ్చి శాంసన్‌ను చెన్నై తీసుకునే అవకాశాలు ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే!




## శర్మకు మరో ఐదేళ్ల పాటు ఆడే సత్తా ఉంది

### యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్

టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మపై మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మకు మరో ఐదేళ్ల పాటు ఆడే సత్తా ఉందని చెప్పాడు. అతను ఫిట్‌నెస్ మెరుగుపర్చుకుంటే 45 ఏళ్ల వరకు ఆడగలడని తెలిపాడు. అతని ఫిట్‌నెస్‌పై విమర్శలు చేయడం ఆపేయాలని విమర్శకులకు సూచించాడు. మరో ఐదేళ్ల పాటు రోహిత్ జట్టులో కొనసాగేలా బీసీసీఐ చర్యలు తీసుకోవాలన్నాడు. నలుగురు సహాయకులను పెట్టి రోహిత్ శర్మను ప్రతీ రోజు ఉదయం 10 కిలోమీటర్లు పరుగెత్తించాలని చెప్పాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్లో రోహిత్ శర్మ ఆడిన ఇన్నింగ్సే అతని సామర్థ్యాన్ని తెలియజేస్తుందని యోగ్‌రాజ్ సింగ్ స్పష్టం చేశాడు. టీ20, టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ప్రస్తుతం 38 ఏళ్ల వయసులో ఉన్న రోహిత్ శర్మ.. వన్డే ప్రపంచకప్ 2027 వరకు కొనసాగడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లీలతో బీసీసీఐ చర్చించనున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఆస్ట్రేలియా పర్యటన అనంతరం ఈ ఇద్దరూ వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతారనే చర్చ కూడా జరిగింది. కుర్రాళ్లు రాణిస్తున్నప్పుడు రోహిత్, కోహ్లీల అవసరం భారత జట్టుకు లేదని కొందరు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రోహిత్ శర్మ గురించి మాట్లాడిన యోగ్‌రాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'రోహిత్ శర్మ గురించి చాలా మంది అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారు. అతను మరో ఐదేళ్ల పాటు ఆడగలడు. అతను బ్యాటింగ్ చేసే తీరు ఎలా ఉంటుందంటే.. రోహిత్ ఆట ఒకవైపు అయితే.. మిగిలిన జట్టు అంతా మరోవైపు. అతన్ని ఇన్నింగ్స్ ఓవైపు.. మిగిలిన ప్రపంచం మరోవైపు అన్నట్లు అతని ఆట ఉంటుంది. ఈ దేశానికి రోహిత్ అవసరం మరో ఐదేళ్లు ఉంది. అతనికి నలుగురు కోచ్‌లను పెట్టి ప్రతీ ఉదయం 10 కిలోమీటర్లు పరుగెత్తించండి. అతను కావాలనుకుంటే 45 ఏళ్ల వరకు ఆడగలిగే సామర్థ్యం ఉంది.ఏ ఆటగాడైనా ఫిట్‌గా.. ఫామ్‌లో ఉండాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలి. ఎంత ఎక్కువ ఆడితే అంత ఫిట్‌గా తయారవుతారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో రోహిత్ శర్మ ఆడిన ఇన్నింగ్సే అతని సామర్థ్యం ఏంటో తెలియజేస్తోంది. ఒంటి చేత్తో జట్టును గెలిపించాడు. అలాంటి ఆటగాడి గురించి మాట్లాడే స్థాయి మీకు(విమర్శకులు) ఉందా? అతనిపై విమర్శలు చేసేందుకు సిగ్గుండాలి?'అని యోగ్ రాజ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.

## ఆసియా కప్ 2025 కోసం పాకిస్థాన్ 17 మంది సభ్యుల జట్టు ప్రకటన

ఆసియా కప్ 2025 కోసం పాకిస్థాన్ 17 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. అయితే మాజీ కెప్టెన్ బాబర్ ఆజం, వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్‌లకు ఈ జట్టులో చోటు దక్కలేదు. ఈ అనూహ్య నిర్ణయం క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరిచింది. సల్మాన్ అలీ ఆఘా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. మహమ్మద్ హారిస్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యారు. స్టార్ పేసర్ షాహీన్ అఫ్రిది, ఫఖర్ జమాన్ వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు జట్టులో చోటు లభించినప్పటికీ.. బాబర్ ఆజం, మహమ్మద్ రిజ్వాన్‌ల పేర్లు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (%uజదీ%) ఆసియా కప్‌తో పాటు అఫ్ఘనిస్తాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూజు%) తో జరిగే ట్రై-సిరీస్ కోసం కూడా ఈ జట్టును ప్రకటించింది. జట్టులో హారిస్ రౌఫ్, హసన్ అలీ, ఫహీమ్ అష్రఫ్ వంటి కీలక ఆటగాళ్లతో పాటు, యువ ఆటగాళ్లైన సయీమ్ అయూబ్, హసన్ నవాజ్ లకు కూడా అవకాశం కల్పించారు.ఆసియా కప్ 20225 సెప్టెంబర్ 9 నుంచి సెప్టెంబర్ 28 వరకు యూఏఈలో జరగనుంది. టోర్నమెంట్‌లో పాకిస్థాన్, భారత్, యూఏఈ, ఒమన్ ఒకే గ్రూప్ 'ఏ' లో ఉ



న్నాయి.

పాకిస్తాన్ తమ మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 12న ఒమన్‌తో ఆడనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న భారత్‌తో, సెప్టెంబర్ 17న యూఏఈతో తలపడనుంది. 2023లో జరిగిన ఆసియా కప్ లో పాకిస్థాన్ ప్రదర్శన నిరాశపరిచింది. వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఆ టోర్నమెంట్ లో సూపర్ 4లో మూడు మ్యాచ్ లలో రెండు ఓడిపోయి ఫైనల్ కు చేరుకోలేకపోయింది.

అయితే, 2022లో ఫైనల్‌కు చేరుకున్నప్పటికీ, శ్రీలంక చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచింది. ఆసియా కప్‌కు ముందు పాకిస్తాన్ జట్టు అఫ్ఘనిస్తాన్, యూఏఈలతో జరిగే టీ20 ట్రై-సిరీస్‌లో పాల్గొని సన్నద్ధం కానుంది. కాగా ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌కు ముందు పాకిస్థాన్ క్రికెట్ జట్టు దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో ఆగస్టు 22 నుంచి తీవ్ర శిక్షణను ప్రారంభించనుంది. దీనికి ప్రధాన కారణం, రాబోయే టోర్నమెంట్‌లో తమ ప్రదర్శనను మెరుగుపరుచుకోవడమే. అయితే క్రికెట్ విశ్లేషకులు ఇది భారత్‌తో తలపడే ముందు పాకిస్థాన్ ఆందోళనకు గురికావడం వల్ల తీసుకున్న నిర్ణయమని అభిప్రాయపడుతున్నారు. గత కొన్నేళ్లుగా ఆసియా కప్ గెలవని పాకిస్థాన్ జట్టు.. ఇటీవల వరుస పరాజయాలతో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. బంగ్లాదేశ్ జట్టుతో జరిగిన టీ20 సిరీస్‌లో ఓడిపోవడం, అలాగే పూర్తి బలమైన జట్టుతో కూడా వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను కోల్పోవడం పాకిస్థాన్‌కు తీవ్ర నిరాశను మిగిల్చింది. ఈ ఏడాది ఆడిన 11 వన్డే మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచింది. ఈ వరుస ఓటముల కారణంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఈ కఠినమైన శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేయడానికి నిర్ణయించుకుంది.యూఏఈ వాతావరణానికి, మైదానాలకు అలవాటుపడటం కోసం పాకిస్తాన్ జట్టు శిక్షణను ముందుగానే దుబాయ్‌లో ప్రారంభిస్తుంది. ఇది వారి ఆటతీరును మెరుగుపరుచుకోవడానికి సహాయపడుతుంది.ఆసియా కప్‌కు ముందు పాకిస్తాన్ జట్టు ఆఫ్ఘనిస్తాన్, యూఏఈతో కలిసి ఒక టీ20 ట్రై-సిరీస్‌లో పాల్గొంటుంది. ఈ సిరీస్ యువ ఆటగాళ్లకు అనుభవాన్ని ఇస్తుంది. ఇది వారికి ఆసియా కప్‌కు సిద్ధం కావడానికి ఒక మంచి అవకాశాన్ని అందిస్తుంది.ఆసియా కప్ 2025 టోర్నమెంట్ సెప్టెంబర్ 9న దుబాయ్‌లో ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 14న అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్ - పాకిస్తాన్ మ్యాచ్ జరగనుంది. భారత్, పాకిస్తాన్, యూఏఈ, ఒమన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి.

ఈ తీవ్రమైన శిక్షణ, ట్రై-సిరీస్ ద్వారా తమ లోపాలను సరిదిద్దుకుని, భారత్‌ను ఎదుర్కోవాలని పాకిస్తాన్ జట్టు యోచిస్తోంది. అయితే, భారత్‌తో పోటీ పడటానికి వారికి మరో ఐదు మ్యాచ్‌లు అదనంగా లభించడం ఒక సానుకూల అంశంగా చూడవచ్చు. ఈ పరిస్థితిని చూసి క్రికెట్ విశ్లేషకులు, "పాకిస్తాన్ జట్టు భారత్‌కు భయపడి శిక్షణను ముందుగానే ప్రారంభించింది" అని జోక్‌గా పేర్కొంటున్నారు.

ఆసియా కప్ 2025 కోసం పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అలీ ఆఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారిస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహమ్మద్ హారిస్ (వికెట్ కీపర్), మహమ్మద్ నవాజ్, మహమ్మద్ వసీం జూనియర్, సాహిబ్జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, సల్మాన్ మిర్జా, షాహీన్ షా అఫ్రిది, సుఫ్యాన్ మోఖిమ్.

## కైఫ్ ఎంపిక.. శుభ్‌మన్ గిల్‌కు ప్రాధాన్యత

భారత క్రికెట్ జట్టుకు అత్యంత కీలకమైన టోర్నమెంట్లలో ఒకటి అయిన ఆసియా కప్ టీ20 సిరీస్ సెప్టెంబర్ 9 నుంచి 27 వరకు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం భారత జట్టును వచ్చే మంగళవారం ముంబైలో ప్రకటించే అవకాశం ఉంది. ఈ సిరీస్‌లో జస్ప్రీత్ బుమ్రా ఆడతాడా, టెస్ట్ క్రికెట్‌లో కెప్టెన్‌గా తన సామర్థ్యాన్ని నిరూపించుకున్న శుభ్‌మన్ గిల్‌కు టీ20 జట్టులో మళ్లీ అవకాశం లభిస్తుందా అనే అంశాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అలాగే కొన్ని నెలలుగా క్రికెట్‌కు దూరంగా ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్ ఆటగాళ్లు లేకుండానే ఆసియా కప్‌లో భారత జట్టు బరిలోకి దిగనుంది.ఈ




నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ఆసియా కప్ కోసం తన దృష్టిలో ఉండాల్సిన భారత జట్టును ఎంపిక చేశాడు. ఆసియా కప్ కోసం 15 మంది సభ్యుల జట్టులో శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ ఇద్దరిలో ఒకరికి మాత్రమే చోటు దక్కుతుందని మహ్మద్ కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ జట్టుతో జరిగిన సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ అద్భుతంగా రాణించి 754 పరుగులు చేశాడు. అంతే కాకుండా ఐపీఎల్ లో కూడా అతను నిలకడగా రాణించాడు. ఈ ప్రదర్శనను బట్టి శుభ్‌మన్ గిల్ ఆసియా కప్ జట్టులో తప్పకుండా ఉండాలని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నట్లు కైఫ్ చెప్పాడు. ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉండకపోయినా, జట్టులో ఒక బ్యాకప్ ఓపెనర్‌గా అతను ఉండటం అవసరం. ఒకవేళ ఏ ఓపెనర్‌కైనా గాయమైతే.. శుభ్‌మన్ గిల్ ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంటాడు. మహమ్మద్ సిరాజ్, శుభ్‌మన్ గిల్ ఇద్దరూ అద్భుతంగా రాణించినందుకు వారికి ఈ అవకాశం లభించాలని తాను కోరుకుంటున్నట్లు మహమ్మద్ కైఫ్ పేర్కొన్నాడు.వైస్ కెప్టెన్సీ పదవి గురించి మాట్లాడుతూ అక్షర్ పటేల్‌కు వైస్ కెప్టెన్సీని ఇవ్వాలని మహమ్మద్ కైఫ్ సూచించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన తమిళనాడు ఆటగాడు వాషింగ్టన్ సుందర్‌ను కూడా జట్టులో ఎంపిక చేయాలని కోరాడు. అలాగే ఇంగ్లండ్ సిరీస్‌లో జట్టులో ఉన్నప్పటికీ ప్లేయింగ్ ఎలెవన్ లో అవకాశం దక్కని కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్‌లను కూడా జట్టులో చేర్చాలని మహ్మద్ కైఫ్ బలంగా సూచించాడు.

**మహ్మద్ కైఫ్ ఎంపిక చేసిన భారత జట్టు ఇది.**

1.సంజు శాంసన్ (కెప్టెన్), 2. అభిషేక్ శర్మ, 3. తిలక్ వర్మ, 4. సూర్యకుమార్ యాదవ్, 5. హార్దిక్ పాండ్యా, 6. అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), 7. జితేష్ శర్మ, 8. శివం దూబే, 9. వాషింగ్టన్ సుందర్, 10. కుల్దీప్ యాదవ్, 11. అర్ష్‌దీప్ సింగ్, 12. జస్ప్రీత్ బుమ్రా, 13. వరుణ్ చక్రవర్తి, 14. శుభ్‌మన్ గిల్, 15. మహమ్మద్ సిరాజ్.

## మ్యాక్స్‌వెల్ విధ్వంసకర బ్యాటింగ్

సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. శనివారం జరిగిన ఆఖరి టీ20లో గ్లేన్ మ్యాక్స్‌వెల్(36 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో 2 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో మూడు టీ20ల సిరీస్‌ను ఆసీస్ 2-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 172 పరుగులు చేసింది.బ్రెవిస్(26 బంతుల్లో ఫోర్,6 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. రాసీ వాన్ డెర్ డస్సెన్(26 బంతుల్లో 3 ఫోర్లతో 38 నాటౌట్), రిస్టన్ స్టబ్స్(23 బంతుల్లో 2 ఫోర్లతో 25) రాణించారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్(3/31) మూడు వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్(2/30), ఆడమ్ జంపా(2/24) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్(3/31) మూడు వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్(2/30), ఆడమ్ జంపా(2/24) రెండేసి వికెట్లు పడగొట్టారు.అనంతరం ఆసీస్ 19.5 ఓవర్లలో 8 వికెట్లకు 173 పరుగులు చేసి గెలుపొందింది. గ్లేన్ మ్యాక్స్‌వెల్‌తో పాటు మిచెల్ మార్ష్(37 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో కగిసో రబడా(2/32), క్వెన్ మఫకా(2/36) రెండేసి వికెట్లు తీయగా.. కోర్బిన్ బోచ్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు.చివరి 12 బంతుల్లో ఆసీస్ విజయానికి 12 పరుగుల అవసరం కాగా.. కోర్బిన్ బోచ్ సంచలన బౌలింగ్‌తో ఉత్కంఠ రేపాడు. 19వ ఓవర్‌లో బెన్ ద్వార్షాయిస్(1), నాథన్ ఎల్లిస్(0)లను ఔట్ చేసిన బోచ్ రెండు పరుగులు మాత్రమే ఇచ్చాడు. దాంతో ఆఖరి ఓవర్‌లో ఆసీస్ విజయానికి 10 పరుగులు అవసరమై మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ లుంగి ఎంగిడి వేసిన ఆఖరి ఓవర్‌లో మ్యాక్స్‌వెల్ తొలి రెండు బంతుల్లోనే (2, 4 ) 6 పరుగులు రాబట్టాడు. ఆ తర్వాతి రెండు బంతులు డాట్ కావడంతో చివరి రెండు బంతులకు నాలుగు పరుగులు అవసరమయ్యాయి. ఈ క్రమంలో మ్యాక్స్ బౌండరీ బాది విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.





# అమెరికాలో 43వ 'ది వరల్డ్ లార్జెస్ట్ ఇండియా డే పెరేడ్' లో గ్రాండ్ మార్షల్ గా పాల్గొని సందడి చేసిన హీరో విజయ్ దేవరకొండ

ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అమెరికాలోని న్యూయార్క్ లో జరిగిన ది వరల్డ్ లార్జెస్ట్ ఇండియా డే పెరేడ్ లో గ్రాండ్ మార్షల్ గా పాల్గొని సందడి చేశారు హీరో విజయ్ దేవరకొండ. మాడిసన్ అవెన్యూలో సర్వే భవంతు సుఖినః అనే థీమ్‌తో జరిగిన పరేడ్ వేడుకలకు గ్రాండ్ మార్షల్ గా విజయ్ దేవరకొండ వ్యవహరిం



చారు. ఈ వేడుకల్లో స్థానిక అమెరికన్స్ తో పాటు భారీ సంఖ్యలో అమెరికాలోని ప్రవాస భారతీయులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ప్రఖ్యాత ఎంపైర్ బిల్డింగ్ మన జాతీయ జెండాలోని మూడు రంగుల విద్యుత్ కాంతులతో వెలిగిపోయింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ మువ్వన్నెల లైటింగ్ ను విజయ్ దేవరకొండ స్విచ్ఛాన్ చేశారు. ఈ సందర్భంగా

విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ప్రవాస భారతీయ సోదరులు మన దేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతున్నారు. ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ పై మన మూడు రంగులు చూడటం సంతోషాన్ని కలిగిస్తోంది. దేశం కోసం వీళ్లు చేస్తున్న కాంట్రిబ్యూషన్ చూస్తుంటే గర్వంగా ఉంది. మన పెద్దలు ఎంతోమంది చేసిన త్యాగాలు, వారి కృషి వల్లే మనం ఈ రోజు ఇంత ఆనందంగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోగలుగుతున్నాం, జీవించగలుగుతున్నాం. అన్నారు.

## విజయ రామరాజు, విక్రాంత్ రుద్ర, శ్రీని గుబ్బల స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి' పవర్ ఫుల్ యాంథమ్ రిలీజ్

విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటీవలే రిలీజైన టీజర్, సాంగ్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.ఇప్పుడు మేకర్స్ అర్జున్ చక్రవర్తి యాంథమ్ రిలీజ్ చేశారు. విఘ్నేష్



బాస్కరన్ ఈ సాంగ్ ని పవర్ ఫుల్ కంపోజ్ చేశారు. విక్రాంత్ రుద్ర రాసిన లిరిక్స్ స్ఫూర్తిదాయకంగా వున్నాయి. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్, విఘ్నేష్ పాయ్ తమ ఎనర్జిటిక్ వోకల్స్ కట్టిపడేశారు. ఈ సాంగ్ లో విజయరామరాజు ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అవుతున్న విజువల్స్, వండర్ ఫుల్ లోకేషన్స్ అద్భుతంగా వున్నాయి. ఈ సాంగ్ విన్న వెంటనే అందరినీ కనెక్ట్ అవుతుంది. ఈ చిత్రంలో హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు,ఈ చిత్రానికి జగదీష్ చీకాటి డీవోపీ, ప్రదీప్ నందన్ ఎడిటర్ , సుమిత్ పటేల్ ప్రొడక్షన్ డిజైనర్. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# హలగలి లాంటి గ్రేట్ హిస్టారికల్ మూవీ చేయడం నా అదృష్టం

### ఇది ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా అవుతుంది

### : ప్రెస్ మీట్ లో హీరో డాలీ ధనంజయ

**ట్యాలెంటెడ్ హీరో డాలీ ధనంజయ, సప్తమి గౌడ ప్రధాన పాత్రల్లో సుకేష్ నాయక్ దర్శకత్వంలో యార్లగడ్డ లక్ష్మీ శ్రీనివాస్ సమర్పణలో కళ్యాణ్ చక్రవర్తి ధూళిపాళ్ల నిర్మిస్తున్న హిస్టారికల్ ప్రాజెక్ట్ 'హలగలి'. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీలో చిత్రీకరిస్తున్నారు. గ్రాండ్ గా జరిగిన ప్రెస్ మీట్ లో ఈ సినిమా గ్లింప్స్ ని లాంచ్ చేశారు మేకర్స్. ధనంజయ్‌ను కమాండింగ్ అవతార్ ప్రజెంట్ చేసిన గ్లింప్స్ గ్రేట్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది.**

ప్రెస్ మీట్ లో హీరో డాలీ ధనంజయ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. తెలుగు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమకి కృతజ్ఞతలు. హలగలి అన్ టోల్డ్ స్టోరీ. ఈ సినిమాలో పార్ట్ కావడం గర్వంగా భావిస్తున్నాను. హలగలి కర్ణాటకలో గ్రేట్ ఎమోషన్. నిర్మాతకళ్యాణ్, డైరెక్టర్ సుకేష్ చాలా ప్యాషన్ తో ఈ ప్రాజెక్టుని రూపొందిస్తున్నారు. కథ వినగానే ఈ ప్రాజెక్టులో పార్ట్ అవ్వాలి అనిపించింది. ఈ గ్లింప్స్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. మరిన్ని క్రేజీ అప్డేట్స్ రాబోతున్నాయి. తప్పకుండా సినిమా ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది. అందరి అంచనాలను అందుకుంటుంది. మీ అందరి సపోర్ట్ కి థాంక్యూ. తప్పకుండా ఈ సినిమా చాలా మంచి ప్రాజెక్ట్ అవుతుంది.

హీరోయిన్ సప్తమి గౌడ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమా చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. ఇది చరిత్రలో చాలా ముఖ్యమైన చాప్టర్. త్వరలోనే నా క్యారెక్టర్ కి సంబంధించిన గ్లింప్స్ కూడా రిలీజ్ కాబోతోంది. చాలా మాస్ క్యారెక్టర్ చేశాను. ఇది మన నేల కథ. డైరెక్టర్ చాలా అద్భుతంగా రాశారు. చాలా బిగ్ స్కేల్ లో ఈ సినిమా తీస్తున్నారు. ఈ సినిమాలో సెట్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. ధనుంజయ గారితో ఇది నా సెకండ్ ఫిల్మ్. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా తప్పకుండా మీ అందరిని అలరిస్తుంది

ప్రొడ్యూసర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమా హీరో లుక్ కట్ చేసినప్పుడే మాకు ఫుల్ కాన్ఫిడెన్స్ వచ్చేసింది. ఫస్ట్ స్టెప్ లోనే సక్సెస్ అయిపోయామనే ఫీలింగ్ కలిగింది. డైరెక్టర్ సుఖేష్ పై నాకు చాలా నమ్మకం ఉంది. చాలా ప్యాషన్ తో ఈ సినిమాను తీశారు. హలగలి చరిత్రలో ఒక అధ్యాయం. బ్రిటిష్ కి వ్యతిరేకంగా వారు చేసిన పోరాటం చిరస్మరణీయం. కన్నడలో పదో తరగతి పాఠ్యాంశంలో కూడా ఇది ఉంది. దీని గురించి చాలామంది రీసెర్చ్ లు చేశారు. ఈ సినిమా గురించి రీసెర్చ్ చేస్తున్నప్పుడు మాకు గూస్ బంప్స్ వచ్చాయి. ఇది ఒక పార్ట్ లో చెప్పాల్సింది కాదు. రెండు పాటలుగా చెప్పాల్సిన కథని అప్పుడే నిర్ణయించుకున్నాము. సినిమాలో డాలీ గారి క్యారెక్టర్ చాలా పవర్ఫుల్గా అద్భుతంగా ఉండబోతుంది. సప్తమి గారిది మాస్ క్యారెక్టర్. అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఈ సినిమా కోసం అందరూ చాలా హార్డ్ వర్క్ చేశారు. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు.

డైరెక్టర్ సుకేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 40 పర్సెంట్ షూటింగ్ కంప్లీట్ అయింది. ఇది ఒక పార్ట్ లో చెప్పే కథ కాదు. ఈ కథ వెనుక చాలా గొప్ప చరిత్ర ఉంది. అందుకే రెండు పార్ట్స్ గా తీసుకొస్తున్నాం. ఈ సినిమా ఆడియన్స్ గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.



# విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ గారి సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న 'సుమతీ శతకం' నుంచి కృష్ణాష్టమి సందర్భంగా అమర్ దీప్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల

విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై అమర్ దీప్, సైలీ హీరో హీరోయిన్లుగా కొమ్మాలపాటి శ్రీధర్ గారి సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న చిత్రం 'సుమతీ శతకం'. ఈ సినిమాకు ఎం.ఎం. నాయుడు దర్శకత్వం వహిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఈ మూవీ నుంచి హీరోయిన్ సైలీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసి అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

కృష్ణాష్టమి సందర్భంగా నేడు (ఆగస్ట్ 16) హీరో పాత్రని పరిచయం చేశారు. అమర్ దీప్ ఇందులో ఓ మిడిల్ క్లాస్ కుర్రాడిలా కనిపించబోతున్నారు. ఇక ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చూస్తుంటే కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని అర్థం అవుతోంది. అమర్ దీప్ మెడలో కూరగాయలతో అల్లిన దండలు, ఆ బ్యాక్ గ్రౌండ్ వాతావరణం, ఆయన క్యాస్ట్యూమ్స్ ఇలా అన్నీ కూడా ఇదొక ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ అని చెప్పకనే చెప్పేస్తున్నాయి.

ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. త్వరలోనే టీజర్, ట్రైలర్‌ను కూడా ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి విడుదల తేదీని ప్రకటించాలని మేకర్లు భావిస్తున్నారు. దసరాకి విడుదల చేయాలనే లక్ష్యంతో సినిమా యూనిట్ అహర్నిశలు కష్టపడుతోంది.

ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా సుభాష్ ఆనంద్ , డైలాగ్స్ రైటర్‌గా బండారు నాయుడు, ఎడిటర్‌గా నాహిద్ మొహమ్మద్,ఆర్ట్ డైరెక్టర్ గా విశ్వ ప్రసాద్, కెమెరామెన్‌గా హాలేష్ పని చేస్తున్నారు.

# మిక్స్డ్ టాక్ పై మళ్ళీ గెలిచాడు!


ఇండిపెండెన్స్ డే వీకెండ్లో కూలీ, వార్–2 చిత్రాలు భారీ అంచనాల మధ్య రిలీజయ్యాయి. ఐతే ఈ రెండు చిత్రాల్లో దేనికీ పాజిటివ్ టాక్ రాలేదు. కాకపోతే 'వార్–2' విషయంలో ఎక్కువ నెగెటివిటీ కనిపించింది. అలా అని 'కూలీ' గురించి కూడా ఎవ్వరూ పూర్తి పాజిటివ్‌గా మాట్లాడలేదు. సినిమాలో ఎన్నో లోపాలున్నాయి. ఏ క్యారెక్టరూ సరిగా లేదు. కథలో దమ్ము లేదు. స్క్రీన్ ప్లే గ్రిప్పింగ్‌గా లేదు. లాజిక్ లేని సీన్లు ఎన్నెన్నో. సినిమా మీద విడుదలకు ముందు ఉన్న హైప్‌కు, అందులోని కంటెంట్‌కు పొంతన లేదనే చెప్పాలి. కానీ ఈ చిత్రానికి వసూళ్ల పరంగా మాత్రం ఢోకా లేదు. 'వార్–2' పడుతూ లేస్తూ సాగుతోంది కానీ.. 'కూలీ' మాత్రం వీకెండ్లో బాక్సాఫీస్ దగ్గర స్టడీగా సాగుతోంది. అటు తమిళంలో, ఇటు తెలుగులో ఈ చిత్రానికి రోజూ భారీ వసూళ్లు వస్తున్నాయి. ఆదివారానికి రెండు భాషల్లోనూ షోలు సోల్డ్ ఔట్, ఫాస్ట్ ఫిల్లింగ్ షోలు పెద్ద ఎత్తునే కనిపిస్తున్నాయి. వీకెండ్ తర్వాత పరిస్థితి ఏమో కానీ.. ఆదివారం వరకు ఈ సినిమాకు ఢోకా లేదు. చాలా ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ మార్కుకు సినిమా దగ్గరగా వెళ్లిపోతోంది. లోకేష్ కనకరాజ్‌కు ఇది ఆరో సినిమా. ఇప్పటిదాకా తన సినిమాల్లో కమర్షియల్‌గా ఏదీ ఫెయిల్యూర్ కాకపోవడం గమనార్హం. తన చిత్రాల్లో ఫుల్



పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సినిమాలు ఖైదీ, విక్రమ్ మాత్రమే. తన తొలి చిత్రం 'మానగరం' పాజిటివ్ టాకే తెచ్చుకున్నా.. స్టార్ కాస్ట్ లేకపోవడం వల్ల కమర్షియల్‌గా మరీ పెద్ద సక్సెస్ ఏమీ కాలేదు. మాస్టర్, లియో నెగెటివ్ టాకే తెచ్చుకున్నప్పటికీ వసూళ్ల విషయంలో ఢోకా లేదు. 'లియో' తన కెరీర్లో అత్యంత నెగెటివ్ టాక్ తెచ్చుకున్న చిత్రం. అయినా 600 కోట్లకు పైగా వసూళ్లు వచ్చాయి. రిలీజ్‌కు ముందు అదిరిపోయే ప్రోమోలతో తన చిత్రాలకు హైప్ క్రియేట్ చేయడంలో లోకేష్ విజయవంతం అవుతున్నాడు. అనిరుధ్ మ్యూజిక్ కూడా హైప్ పెంచడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇక 'కూలీ'కి కాస్టింగ్ కూడా పెద్ద ప్లస్ అయి ఊహించని హైప్ క్రియేట్ అయింది. పోటీలో ఉన్న సినిమా మరీ వీక్ కావడం, వరుస సెలవులు ప్లస్ అయి 'కూలీ' బాక్సాఫీస్ దగ్గర పండుగ చేసుకుంటోంది. ఇప్పటికే ఈ చిత్రం రూ.300 కోట్ల దాకా వసూళ్లు రాబట్టడం విశేషం.

# నాకు మద్యంసేవించే అలవాటు ఉంది

సంయుక్త మీనన్.. తెలుగులో గోల్డెన్ బ్యూటీగా క్రేజ్ సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ వయ్యారి.. ఫస్ట్ మూవీతోనే సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత తెలుగులో సార్, విరూపాక్ష చిత్రాల్లో నటించి మెప్పించింది. అందం, అభినయంతో అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్న ఈ వయ్యారి.. మొదటి సినిమాతోనే అందరిని కట్టిపడేసింది. తెలుగులో ఆమె నటించిన సినిమాలన్నీ సూపర్ హిట్స్ అయ్యాయి. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఇప్పటికీ అంతగా అవకాశాలు రావడం లేదు. కేవలం చేతిలో ఒక్క సినిమాతోనే నెట్టుకోస్తుంది.నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న స్వయంభు చిత్రంలో నటిస్తుంది. ఇందులో నభా నటేశ్ సైతం కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా కాకుండా సంయుక్త చేతిలో మరో సినిమా లేదు. అలాగే ఈ బ్యూటీకి మరిన్ని ఆఫర్స్ కూడా రావడం లేదు. దీంతో ఇప్పుడు ఈ అమ్మడు ఇండస్ట్రీలో సైలెంట్



అయ్యింది.ప్రస్తుంత సోషల్ మీడియాలో తెగ యాక్టివ్ గా ఉంటున్న సంయుక్త.. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. స్వయంభు సినిమా కోసం సంయుక్త హార్స్ రైడింగ్ నేర్చుకున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే మొన్నామధ్య సంయుక్త మాట్లాడుతూ.. తనకు మద్యంసేవించే అలవాటు ఉందని తెలిపింది. ఒత్తిడిగా అనిపించినప్పుడలా మద్యం తీసుకుంటాను అని తెలిపింది. రోజూ మద్యం తీసుకోను.. ఒత్తిడి, ఆందోళన అనిపించినప్పుడే కొద్దిగా తీసుకుంటా అని తెలిపింది సంయుక్త. ఈ కామెంట్స్ ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ కామెంట్స్ పై నెటిజన్స్ రకరకాలుగా స్పందిస్తున్నారు.

# రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్" సినిమా నుంచి బ్యూటిఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్ బర్త్ డే పోస్టర్ రిలీజ్

బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్" చిత్రంలో నటిస్తూ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ రోజు ఆమె పుట్టినరోజు సందర్భంగా మూవీ టీమ్ బర్త్ డే విశెస్ తో స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్ లో దేవుడిని ప్రార్థిస్తున్న నిధి అగర్వాల్ స్టిల్ ఆకట్టుకుంటోంది. కొద్ది రోజుల క్రితం రిలీజ్ చేసిన "రాజా సాబ్" టీజర్ లో నిధి అగర్వాల్ క్యారెక్టర్ ప్రేక్షకుల్ని ఇంప్రెస్ చేసింది. ఈ మూవీలో నిధి అగర్వాల్ అందంతో పాటు నటనకు అవకాశమున్న ఇంపార్టెంట్ క్యారెక్టర్ లో కనిపించనుంది.

"రాజా సాబ్" మూవీ తన కెరీర్ కు ఎంతో ప్రత్యేకంగా భావిస్తోంది నిధి అగర్వాల్. ఈ సినిమాతో తాను మరింతగా ప్రేక్షకుల అభిమానం సంపాదించుకుంటానని ఆశిస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "రాజా సాబ్" సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



# రివ్యూల 'పరదా'లో సినిమా పబ్లిసిటీ

వచ్చే వారం ఆగస్ట్ 22 విడుదలవుతున్న సినిమాల్లో అంతో ఇంతో ప్రేక్షకుల దృష్టిలో ఉన్నది పరదా ఒకటే. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో శుభం ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ విలేజ్ థ్రిల్లర్ కు మంచి ప్రమోషన్లు చేస్తున్నారు. అయితే ప్రీ రిలీజ్ ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో పదే పదే రివ్యూలో చూసి రమ్మని హీరోయిన్, దర్శకుడు చెప్పడం చూస్తే గట్టి కాన్ఫిడెన్స్ కనిపిస్తోంది. రెండు రోజుల ముందే ప్రీమియర్లు వేస్తున్నాం రివ్యూలు బాగుంటేనే రండి, నచ్చితేనే నలుగురికి చెప్పమని రిపీట్ చేయడం కొంచం బజ్ వచ్చేలా చేస్తోంది. కాకపోతే దీని వల్ల లాభమూ రిస్క్ రెండూ ఉన్నాయి. ఇదే దర్శకుడు శుభం టైంలో కూడా సినిమా చూసి పిచ్చెక్కిపోతారు, ఎప్పుడూ చూడని కంటెంట్ ఇస్తానని చాలా ధీమాగా చెప్పారు. తీరా చూస్తే నిర్మాత సమంత నాన్ థియేట్రికల్ రెవిన్యూతో గట్టెక్కింది కానీ కమర్షియల్ రిజల్ట్ కోణంలో చూసుకుంటే యావరేజ్ గానే నిలిచింది. ఇప్పుడు పరదా విషయంలోనూ అలాంటి స్ట్రాటజీనే ఫాలో కావడం గమనార్హం. సినిమా బాగుంటే ఎవరూ ఆపలేరు. రివ్యూలు ఎలాగూ మద్దతు ఇస్తాయి. మహావతార్ నరసింహకు ఎలాంటి హడావిడి చేయకపోయినా మూడో వారంలోనూ స్ట్రాంగ్ గా ఉంది. మల్టీస్టారర్స్ ఉన్నా వార్ 2, కూలీలు యునానిమస్ టాక్




తెచ్చుకోలేకపోయాయి.భారం మొత్తం తన మీదే ఉంది కాబట్టి అనుపమ పరమేశ్వరన్ పరదా మీద చాలా ఆశలే పెట్టుకుంది. కొన్నేళ్ల క్రితం టాలీవుడ్ లో చెప్పుకోదగ్గ సినిమాలు పడ్డాయి కానీ తర్వాత పెద్దగా కనిపించలేదు. టిల్లు స్క్వేర్ హిట్టయినా దాని వల్ల సిద్ధూ జొన్నలగడ్డ ఎక్కువ లాభపడ్డాడు కానీ అనుపమకు కలిగిన ప్రయోజనం తక్కువే. రవితేజతో చేసిన ఈగల్ డిజాస్టర్ ఖాతాలోకి చేరుకుంది. మరి పరదా కనక సక్సెస్ అయితే లక్కు దక్కినట్టే. కేవలం ఇరవై రోజుల గ్యాప్ లో అనుపమ మరో మూవీ కిష్కిందపురి సెప్టెంబర్ 12 రిలీజ్ కానుంది. బ్యాక్ టు బ్యాక్ రిలీజులతో తను ఇంకొన్ని వారాలు హైదరాబాద్ లోనే ఉండబోతోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756